RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 88 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 20 శుక్రవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ' విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలి '

- దండుమైలారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ
- ఎన్గల్ గూడ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



ఇబ్రహీంపట్నం, జూన్ 19 ( నగరనిజం ) : విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలని దండుమైలారం హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదారి నరసింహ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి అనుబంధ గ్రామమైన ఎన్గల్ గూడ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆయన తమ సొంత ఖర్చులతో పలకలు, కాఫీ రైటింగ్, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం కొన్ని పాఠశాలలను ఎంపిక చేసుకొని సొంత ఖర్చులతో నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. చక్కగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరును తేవాలని సూచించారు. చక్కటి క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యపై నిరంతరం దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ,సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఉదారి నర్సింహను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు ఎస్.నర్సింహ, గ్రామస్థులు యాదగిరి, ధానయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సులలో అడ్మిషన్లు ప్రారంభం



ఇబ్రహీంపట్నం, జూన్ 19 ( నగరనిజం ) : డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ) కోర్సుల్లో చేరడానికి చివరి తేది 13 ఆగస్ట్ 2025 వరకు ఉన్నదని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక, సహాయ కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఈ.శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరడానికి, విద్యార్హతలు, ఫీజు తదితర వివరాలను లో పొందుపర్చినట్లు వెల్లడించారు. ఇంటర్మీడియెట్, నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు, తెలంగాణ ఓపెన్ ఇంటర్ పాస్ అయిన వారు, పాలిటెక్నిక్ మరియు రెండు సంవత్సరాల ఐటీఐ కోర్సులలో 2024 వరకు పాసైన విద్యార్థులు నేరుగా డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ పొందొచ్చని సూచించారు. తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలలో చదవవచ్చునని తెలిపారు. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో ఇంటర్ తత్సమాన అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ద్వితీయ మరియు తృతీయ సంవత్సర విద్యార్థులు కోర్సు ఫీజు కూడా 13 ఆగస్టు 2025 వరకు ఆన్లైన్ లో చెల్లించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 7382929772 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని తెలియజేశారు.

## తండ్రి హత్య నేరాన్ని ఒప్పుకున్న కొడుకు

- పొలం అమ్మనందుకే తండ్రిని చంపినట్లు విచారణలో వెల్లడి
- కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించిన కందుకూరు పోలీసులు



మహేశ్వరం జూన్ 19 (నగరనిజం) :పొలం అమ్మనందుకే తండ్రిని దారుణంగా హత్య చేసినట్లు కొడుకు పసుపుల శేఖర్ (నిందితుడు) నేరాన్ని ఒప్పుకున్నాడని కందుకూర్ సిఐ కె సీతారామ్ తెలిపారు. కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధి పులిమామిడి గ్రామంలో గత బుధవారం పసుపుల చిన్న జంగయ్య హత్య జరిగిన విషయం తెలిసిందే గతకొంతకాలంగా పొలం అమ్మకం విషయంలో తల్లిదండ్రులతో తరచూ గొడవలు పడుతూ వచ్చిన నిందితుడు పసుపుల శేఖర్ ఎలాగైనా తండ్రిని చంపి పొలం అమ్మేయొచ్చని నిర్ణయించుకుని హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు. విచారణలో భాగంగా పోలీసులు నిందితుడిని తమదైన శైలిలో విచారించడంతోనేరాన్ని ఒప్పుకున్నట్లు సిఐ కె సీతారామ్ తెలిపారు. పూర్తి విచారణ అనంతరం మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో నిందితుడికి వైద్య పరీక్షలు నిర్వహించి నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.గ్రామంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారగా, స్థానికులు ఈ దారుణ హత్యపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇంటి ప్రొసిడింగ్ కాఫీ అందజేత



జూన్ 19,(నగర నిజం ప్రతినిధి)భారతదేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా పేదవాడి సొంతింటి కల సహకారం చేస్తున్న సందర్భంగా గురువారం మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ మండలం దమ్మాయిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని విజయనగర తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసి,ప్రొసీడింగ్ అందజేసిన నాయకులు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,నారాయణపేట శాసనసభ్యులు చిట్టెం పర్నిక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు జి.రవికుమార్,రాజు నాయక్,వి వెంకటేష్,శివ,శీను నాయక్,భీమన్న నాయక్,హనుమంతు నాయక్, బాబు నాయక్,తిమ్మా నాయక్, బుజ్జమ్మ,శివ భాయ్,అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తమదైనశైలిలో విచారణ చేసిన పోలీసులు



- నేరం అంగీకరించిన నిందితుడు
- పొలం అమ్మనందుకే తన తండ్రిని చంపాను
- తండ్రిని కిరాతకంగా హత్య చేసిన కసాయి కొడుకును జైలుకు తరలించిన కందుకూరు పోలీసులు

కందుకూరు,జూన్ 19 (నగర నిజం) :పొలం అమ్మనందుకే తండ్రిని దారుణంగా హత్య చేసినట్లు (నిందితుడు)కొడుకు పసుపుల శేఖర్ నేరాన్ని ఒప్పుకున్నాడని కందుకూరు సిఐ కె సీతారాం తెలిపారు. కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమామిడి గ్రామంలో బుధవారం పసుపుల చిన్న జంగయ్య హత్య జరిగిన విషయం తెలిసిందే.గతకొంతకాలంగా పొలం అమ్మకం విషయంలో తల్లిదండ్రులతో తరచూ గొడవలు పడుతూ వచ్చిన నిందితుడు పసుపుల శేఖర్ ఎలాగైనా తండ్రిని చంపి పొలం అమ్మేయొచ్చని అతి ఆశకుపోయి కిరాతకుడిలా మారి తన తండ్రి హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు. విచారణలో భాగంగా పోలీసులు నిందితుడిని తమదైన శైలిలో విచారించడంతో నేరాన్ని ఒప్పుకున్నట్లు సిఐ కె.సీతారాం తెలిపారు.పూర్తి విచారణ అనంతరం మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో నిందితుడికి వైద్య పరీక్షలు నిర్వహించి నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.గ్రామంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారగా,స్థానికులు ఈ దారుణ హత్యపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే జియంఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్రిడ్జ్ అందజేసిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్

- రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు
- ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అడిగిన వెంటనే ఫ్రిడ్జ్ డొనేషన్ చేసిన కోన రాజశేఖర్



జూన్ 19, (నగరనిజం ప్రతినిధి)రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రికి ఫ్రిడ్జ్ కావాలని ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ అడిగారు.ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శరత్ చంద్ర ఆస్పత్రిలో ఉన్న ఫ్రిడ్జ్ రిపేరులో ఉన్నందున మందులు నిల్వచేసేందుకు ఇబ్బందిగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి ఒక ఫ్రిడ్జ్ కావాలని కోరాగ వెంటనే స్పందించిన కోన రాజశేఖర్ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం 14000 వేల రూపాయల విలువగల ఎల్.జి ఫ్రిడ్జ్ ను అందజేసిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు కోన రాజశేఖర్.ఆసుపత్రి సిబ్బంది కోన రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర పట్టణ ఉపాధ్యక్షుడు జవహర్,ఆసుపత్రి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరగనివ్వం

- విపక్షాల రాజకీయ రాద్ధాంతాన్ని ప్రజలు నమ్మొద్దు
- మండలంలో ప్రతి రైతుకు రైతుబరోసా వచ్చేలా కృషి చేస్తా
- మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం జూన్ 19 (నగరనిజం) :కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వనని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయం చేసే ప్రతి అన్నదాతకు రైతు భరోసా అందేలా తను కృషి చేస్తానని ఆయన తెలిపారు. కందుకూరు మహేశ్వరం మండలాలను అర్బన్ ప్రాంతాలుగా గుర్తించడం వల్ల రైతు భరోసా ఆగిందని ఆయన తెలిపారు తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి సమస్యను తీసుకెళ్లి రైతుబరోసా డబ్బులు అందేల చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవట్ కృష్ణ నాయక్ సమస్యను తన దృష్టికి తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అర్బన్ ప్రాంతాల్లో భూములు ఉన్న రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని సీఎంను కోరుతానని ఆయన తెలిపారు. మహేశ్వరం కందుకూర్ బాలాపూర్ మండలాల్లో అర్బన్ ప్రాంతాలుగా గుర్తించడం వల్ల రైతు భరోసా ఆగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య డైరెక్టర్ అల్లే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్ట్ 15న రామేశ్వరంలో ఆధ్యాత్మిక మేల్కొలుపు కార్యక్రమం



రామేశ్వరం, జూన్ 19 (నగరనిజం న్యూస్ ) భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, మాతృదేవోభవ సత్సంగ్ మరియు ఇతర ఆధ్యాత్మిక మరియు సామాజిక సంస్థలతో కలిసి రామాలయం ఫౌండేషన్ ఆగస్టు 15, 2025న రామేశ్వరంలో ఆధ్యాత్మిక మేల్కొలుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.ఆధ్యాత్మికంగా ముఖ్యమైన పట్టణమైన రామేశ్వరంలో జరిగే ఈ కార్యక్రమం మానవతావాదం, సామాజిక సంక్షేమం మరియు ప్రపంచ శాంతి యొక్క ముఖ్య ఇతివృత్తాలపై దృష్టి పెడుతుంది. పెరుగుతున్న విభజన చెందుతున్న ప్రపంచంలో కరుణ, నైతిక స్పృహ మరియు ప్రపంచ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని సకాలంలో మరియు అర్థవంతమైన చొరవగా నిర్వాహకులు అభివర్ణించారు.రామాలయం ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ పూనమ్ మిశ్రా, గౌరవం, సానుభూతి మరియు నైతిక విలువలను నిలబెట్టడం ద్వారా మానవతావాదాన్ని ప్రోత్సహించడం, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు పేదరిక నిర్మూలనకు సమాన ప్రాప్తిని నిర్ధారించడం ద్వారా సామాజిక సంక్షేమం కోసం వాదించడం, సహకారాన్ని ప్రోత్సహించడం మరియు అహింసాత్మక సంఘర్షణ పరిష్కారాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ శాంతిని పెంపొందించడం అనే కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం



**శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు టిఆర్ఎస్ లీడర్ షేక్ సోహిల్ ఆధ్వర్యంలో సీ. ఎం. ఆర్. ఏఫ్. చెక్కుల పంపిణీ,(నగర నిజం ) జూన్ 19 నగరనిజం ప్రతినిధి శ్రీను, సంగారెడ్డి జిల్లా. మండలం. ఝరాసంగం గ్రామం తుమ్మలపల్లి. సీ ఎం ఆర్ ఎఫ్ చెక్ అందజేసిన తుమ్మన్ పల్లి బి ఆర్ ఎస్ నాయకులుఈరోజు గౌరవ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు గారి , ఆదేశాల మేరకు తుమ్మన పల్లి గ్రామానికి చెందిన పక్కిరి బాబు షా గారికి 43500. చెక్కు అందజేయడం జరిగింది. ఈ సంధర్బంగా లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు గారికి ,మండల పార్టీ అధ్యక్షునికి,నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి యువ నాయకులు షేక్ సోహైల్ రమేష్ మోసిన్ ఆశప్ప తదిపరులు పాల్గొన్నారు.**

# వెస్కో ట్రస్ట్ అధ్యక్షునికి 'సుప్రీమ్ హ్యూమానిటీరియన్ మాస్ట్రో' అవార్డు




హైదరాబాద్ జూన్ 19 (నగరనిజం న్యూస్ ) వరంగల్ జిల్లా చౌటుపల్లి లో నెలకొల్పబడిన శ్రీ శాంతికృష్ణ సేవా సమితి వారు గత 40 సంవత్సరాలుగా దేశ విదేశాల్లో తాము నిర్వహించిన సాంస్కృతిక మరియు సేవా కార్యక్రమాలు మొత్తం 1110 దాటిన సందర్భంగా, 1111వ కార్యక్రమాన్ని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో 'విశ్వ కళా వైభవం' శీర్షికన హైదరాబాద్ రవీంద్ర భారతి మెయిన్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమాన్ని చాలా రంజింప చేశాయి. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు ప్రసంగిస్తూ తమ బాల్యంలోనే ఒక సంస్థను నెలకొల్పి, వరుసగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, అనేక అవార్డులతో పాటు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును కూడా సాధించిన కళాకారుడు డాక్టర్ వంగల శాంతి కృష్ణ ఆచార్య సేవలను వేనోల కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా సమాజానికి వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వ్యక్తులను సత్కరించారు. వెస్కో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు తాతారావు ను 'సుప్రీమ్ హ్యూమానిటేరియన్ మాస్ట్రో' అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి గాయత్రి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ కాంతేంద్ర స్వాముల వారు విచ్చేసి తమ ఆశీస్సులు తెలుపగా, ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి శాసన సభాపతి సిరికొండ మధుసూదనా చారి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ మరియు విశిష్ట అతిథులుగా సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ డిఆర్ఓ ఇ.వెంకటాచారి, ఏ సి పి (ఈ ఓ డబ్ల్యు) కే ఎం కిరణ్ కుమార్, పారిశ్రామికవేత్త తుంపాల వెంకటేశ్వరరావు, పద్మశ్రీ అవార్డు గ్రహీత స్థపతి డాక్టర్ వేలు ఆనంద చారి, విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం సభాపతి డాక్టర్ త్రిమూర్తుల గౌరీ శంకర్, తెలంగాణ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు ఎ పద్మాచారి, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డాక్టర్ వంగీపురం శ్రీనాథ చార్యులు, ఆదాబ్ హైదరాబాద్ పత్రిక సీఎండి వీరమల్ల సత్యం గౌడ్, డాక్టర్ వంశీ రామరాజు, దైవజ్ఞ శర్మ,పెంట శ్రీనివాస ఆచారి, కడారు వీరబ్రహ్మం, కొండపి శ్రీ వెంకట గణేష్ బాబు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా క్యాన్సర్ పేషెంట్ కి 10 లక్షల ఆర్థిక సాయం

- ఉదారత్వాన్ని చాటుకున్న జగ్గారెడ్డి



సంగారెడ్డి జూన్ 19 (నగరనిజం న్యూస్ )రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా క్యాన్సర్ పేషెంట్ కి 10 లక్షల ఆర్థిక సాయం చేసి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తన ఉదారత్వాన్ని చాటుకున్నారు.సంగారెడ్డి నియోజకవర్గం తాళ్లపల్లి గ్రామానికి చెందిన హరి ప్రసాద్ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్నారు. బాధితుడు హరిప్రసాద్ గురుకుల పాఠశాలలో చిన్న ఉద్యోగం 13 వేల జీతం....లక్షల్లో ఖర్చు అయ్యే క్యాన్సర్ తో పోరాటం చేయడం అంటే ఎంత కష్టం పేద కుటుంబం కావడం తో వైద్యానికి డబ్బులు లేకోవడం తో జగ్గారెడ్డిని ఆశ్రయించారు. దీనితో జగ్గ రెడ్డి 10 లక్షల ఆర్థిక సాయం అందింఛి ఉదారత్వాన్ని చాటుకున్నారు.కాగా క్యాన్సర్ ట్రీట్ మెంట్ లక్షల రూపాయల తో కూడుకున్న వ్యవహారం కావడం తో పేద లు ఆర్థికం గా చితికిపోతున్నరు.తన నియోజకవర్గం లో క్యాన్సర్ తో బాధపడే నిరుపేద లకు ట్రీట్ మెంట్ కోసం ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

# ప్రసాదరావుకి గట్టుపల్లి స్మారక పురస్కారం ప్రధానం

- సకల కళానిధి పిరుదును ప్రదానం



హైదరాబాద్ జూన్ 19 (నగరనిజం న్యూస్ )హైదరాబాద్ కళాభారతిలో జి ఎస్ ఆర్ అండ్ ఫ్రెండ్స్ ఈవెంట్ ఆధ్వర్యంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గట్టుపల్లి చెంచు రామారావు 94వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ కవి రఘు శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సభకు కర్ర శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. జిఎస్సార్ రుక్మిణి దంపతులు చెంచు రామారావు చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రకాశం భావించారు .ఈ సందర్భంగా ప్రముఖ రంగ స్థల టీవీ నటులు రచయిత గాయకులు సిహెచ్ ప్రసాద్ రావు కి గట్టుపల్లి చెంచు రామారావు స్మారక పురస్కారాన్ని ప్రధాన చేసి సకల కళానిధి పిరుదును ప్రదాలను చేసి సత్కరించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ ప్రసాద్ రావు గొప్ప నటులే కాకుండా మంచి ఆధ్యాత్మికవేత్త అని సేవా కార్యక్రమాలతో గత 30 సంవత్సరాలుగా కళా రంగంలో రాణిస్తున్నారు. అనంతరం జి ఎస్ ఆర్ శారదమ్మ అరుణ కృష్ణమోహన్లు మాట్లాడుతూ ప్రసాద్ రావుకి గట్టుపల్లి పురస్కార ప్రధానం అవనిత్య భరితంగా ఉందని కొనియాడారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో సరోజ, అనురాధ, గోవింద, లక్ష్మి, పేర్ని అన్నపూర్ణ, మహాలక్ష్మి, రత్నమని, సుమ బిందు, సర్వ శ్రీ విజయ కేసరి కృష్ణమోహన్ శోభన్ బాబు, కర్ర శ్రీనివాస్ తదితరులు గీతలను ఆలపించి నివాళులర్పించారు అనంతరం సిహెచ్ ప్రసాద్ రావు స్పందన ప్రసంగం చేశారు.

# అన్ని వర్గాల అభివృద్ధి అనేది మోదీ ప్రభుత్వ సంస్కృతిగా నిలిచింది

- తెలంగాణాలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్..
- ఆర్టికల్ 370 కాశ్మీర్ లో రద్దు చేసిన ఘనత మోడీ సరా?ర్ దే ..
- ప్రాచుర్యం పొందిన డిజిటల్ భారత్...
- కాంగ్రెస్ ప్రభుత్వంది సొల్లు ఎక్కువ సబ్జెక్టులు తక్కువ..
- చేతకాక చేయడానికి స్తోమత లేక వంకలు..
- భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



చేర్యాల జూన్ 19 (నగరనిజం న్యూస్ ):ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం 11సంవత్సరాలు కంప్లీట్ చేసుకున్న సందర్భంగా, దశాబ్ద సేవ సుశాసనం, గరీబ్ కల్యాణ్ మరియు సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి అనేది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ సంస్కృతిగా నిలిచిందని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మండలం భారతీయ జనతా పార్టీ చేర్యాల కార్యాలయం లో ఏరోపాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ . వివిధ రంగాలలో సాధించిన పునాదులు, విజయాలు, సాఫల్యాలు మరియు మైలురాళ్లు భారతదేశాన్ని వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశలో బలమైన స్థితిలో నిలిపాయన్నారు.ఈరోజు పేదల సంక్షేమం కొరకు కని విని ఎరగని రీతిలో ప్రపంచంలో ఏ దేశంలో చేయనటువంటి 82 కోట్ల మందికి ఉచితంగా రేషన్ ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా పేదలకు గతంలో ఎవరికీ 50% కూడా బ్యాంక్ అకౌంట్ లేకుండేది.మోడీ వచ్చిన తర్వాత జనధన్ ఆధార్ మొబైల్ స్కీమ్ కింద 99% మందికి ఇంక్లూడింగ్ మహిళలకు బ్యాంక్ అకౌంట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గతంలో దేశంలో 50% మంది కట్టెలు పొయ్యి ఉండేది.కానీ ఈరోజు 99% మందికి సిలిండర్ ఉచితంగా ఇవ్వడం జరిగింది. గతంలో 30 40% వరకే మరుగుదొడ్లు ఉండేవి.ముఖ్యంగా మహిళలకు ఎంతో అవమానకరంగా కానీ మోడీగారు వచ్చిన తర్వాత ఈరోజు 99% గ్రామాలు గాని పట్టణాలు గాని మరుగుదొడ్ల నిర్మాణం చేయడం జరిగిందని తిలిపారు. అదేవిధంగా మోడీ వచ్చిన తర్వాత నాలుగు కోట్ల మందికి సొంత ఇల్లు అది కూడా మహిళలకు కట్టించడం జరిగింది. ప్రధానమంత్రి జీవన్ జ్యోతిగాని సురక్ష యోజన ద్వారా గాని అతన్ పెన్షన్ యోజన ద్వారా గాని దాదాపు 10 ,15 కోట్ల మందికి నామినల్ 12 రూపాయలకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్సు కల్పించడమే కాకుండా అటల్ పెన్షన్ యోజన ద్వారా, ఏ వృత్తి ఉన్నా కూడా 3000 పెన్షన్ వచ్చే విధంగా చేయడం జరిగింది.అసాధ్యం అనుకున్నటువంటి, ఆర్టికల్ 370 కాశ్మీర్ లో రద్దు చేసి కాశ్మీర్ పూర్తి స్థాయిలో భారతదేశానికి కలిపినటువంటి ఘనత నరేంద్ర మోదీ నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందని బూర నర్సయ్య గౌడ్ అన్నారు. కాంగ్రెస్ నెహ్రూ చేసిన చరిత్రాత్మిక తప్పిదం నేడు భారతదేశానికి 14 లక్షల కోట్లు ఖర్చు నష్టంతో పాటు నెహ్రూగారు సృష్టించిన సమస్యని తీర్చడానికి 40 వేల మంది చనిపోయారు. బీజేపీ. ప్రభుత్వం మోదీ గారు అధికారంలోకి రాకముందు.. కాంగ్రెస్ హయాంలో భారతదేశంలో హైదరాబాద్ లో చార్మినార్ గాని లుంబినీ పార్క్ గాని సాయిబాబా టెంపుల్ గాని మక్కా మసీదు లో గాని బొంబాయి , ఢిల్లీలో గాని బెంగళూరులో గాని బాంబు పేలుళ్లు జరిగాయి.. అదే బీజేపీ ప్రభుత్వం మోడీగారు వచ్చిన తర్వాత ఈ 11 సంవత్సరాలలో దేశంలో ఒక్క తీవ్రవాద చర్య కూడా జరగలేదు. కాశ్మీర్ లో కూడా మోడీగారు రాకముందుకు 40 వేల మంది చనిపోతే ప్రత్యేకించి సెక్యూరిటీ సిబ్బందిలు ఎక్కువ చనిపోతే, మోడీగారు వచ్చిన తర్వాత 1400 కి పడిపోయింది ఈ 11 సంవత్సరాలలో ఆ 1400 కూడా అత్యధికంగా టెర్రరిస్టులు చనిపోవడం జరిగింది%ా%కానీ మోడీ ఈరోజు ఒక్క ఇన్సిడెంట్ అయినా సర్జికల్ స్ట్రైక్ గాని బాలకోట్ స్ట్రైక్ వంటి ఆపరేషన్స్ జరిపి,శాన్ని శక్తిమంత భారతదేశంగా మార్చారు మారుస్తున్నారన్నారు..అదేవిధంగా గతంలో దిగుమతులే ఉండేవి ఇంపోర్ట్ చేసుకున్నాం. కానీ ఇప్పుడు ఎగుమతులు చేస్తున్నాం, అమెరికా చే తయారు చేయబడి పాకిస్తాన్ మిలటరీ లో ఉన్న ఎఫ్ 16 ఒక్కొకటి 5000 కోట్లు, యుద్ధ విమానాలను25 కోట్లతో తయారు చేసిన స్వదేశీ బ్రహ్మోస్ మిస్సైల్ తో అంతమొందించాం, మోడీ సంకల్పంలో భాగమైన మేక్ ఇన్ ఇండియా ద్వారా బ్రహ్మోస్ ఆకాశ్ గాని కినాక గాని నాగాస్త్ర గానిశత్రువులకు చుక్కలు చూపించాయి విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాయని సందర్భంగా గుర్తు చేసారు..మోడీ హయాంలో వచ్చిన తర్వాత అద్భుతంగా ఆత్మనిర్భర్త కింద మనం మన ఆయుధాలను మనం తయారు చేసుకుంటున్నాం. ఈరోజు ప్రపంచంలో అత్యంత తక్కువ ఖర్చుతో అత్యుత్తమమైనటువంటి ఆయుధాలను తయారుచేసే శక్తి భారతదేశానికి ఉందని నిరూపించుకున్న ఆపరేషన్ సర్జికల్ ద్వారా కేవలం మన 26 మంది హిందువులను చంపితే ప్రతీకారంగా 26 నిమిషాల్లో 26 నిమిషాల్లో తొమ్మిది టెర్రరిస్ట్ స్థావరాలను ఉగ్రవాద దళాలను పారకొట్టు పాకిస్తాన్ మిలిటరీ బేస్ లో విధ్వంసం సర్వనాశనం చేసినటువంటి ఘనత మన మోడీ కే దక్కుతుందన్నారు.ప్రాచుర్యం పొందిన డిజిటల్ భారత్ కలలు కూడా ఊహించలేని డిజిటల్ భారత్ ప్రాచుర్యం పొందింది .. ఈరోజు ప్రపంచంలో డిజిటల్ ఇండియా ద్వారా యూపీఐ సర్వీసెస్ ద్వారా గూగుల్ పే ఫోన్ పే ద్వారా ఈవెన్ బెగ్గర్ నుంచి బిలియనీర్ వరకు కూరగాయలు అమ్ముకునేవాళ్ళు నుంచి డాక్టర్లు గాని అడ్వకేట్లు గాని ప్రతి ఒక్కరూ డిజిటల్ ఈరోజు ప్రపంచంలోనే అత్యధికంగా ఉపయోగిస్తున్నారు, ప్రతి నెలలో 50 కోట్ల 50 కోట్ల డిజిటల్ ట్రాన్సాక్షన్స్ అవుతున్నాయంటే అది మోడీ యొక్క విజయం అని ఈ సందర్భంగా గర్వంగా చెప్పుకుంటున్నానన్నారు. 2014లో ఇది ఇంట్రడ్యూస్ చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ చిదంబరం ఒక పెద్ద ఆర్థిక వేత్త అని బిరుదు గల వ్యక్తి ఏం చెప్పాడంటే కూరగాయలు అమ్ముకునేవాడు దగ్గర ఎక్కడ కరెంట్ ఉంటది అక్కడ నెట్ ఎట్లా ఉంటది ఏ నెట్ ద్వారా ట్రాన్స్ఫర్ చేసుకుంటారు అని ఎద్దవ చేశారు.కానీ ఈరోజు కే.జీ నుంచి సింగిల్ టమాటో కొన్నా కూడా పే చేయగలరు, ఇది డిజిటల్ భారత్ అదేవిధంగా, ఈ డిజిటల్ ఏదైతే సౌలభ్యం ఉందో అది అమెరికాలో కూడా లేదు చైనాలో కూడా లేదు. ఈరోజు భారతదేశ ప్రజలు ఎంత డిజిటల్ ప్రజలైపోయారంటే ఫస్ట్ క్లాస్ పాస్ కాకముందుకే పేమెంట్ స్విగ్గీ పేమెంట్ అంతా తెలుస్తుంది. అదేవిధంగా ఆర్థిక భారత్ ఈరోజు ప్రపంచంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు మనం 11వ స్టేజ్ లో ఉన్నాం. ఈరోజు నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయింది. ఆరోగ్య భారత్ ఆరోగ్య భారత్ కింద ఈరోజు 5 లక్షల ఉచిత బీమా ఆయుష్మాన్ భారత్ కింద కల్పిస్తున్నటువంటి ఘనత మోడీగారిది. అదేవిధంగా వయోవృద్ధుల స్కీమ్ కింద 70 సంవత్సరాలు నిండిన వారికి ఆయన ఆర్థిక పరిస్థితికి సంబంధం లేకుండా 70 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ 5 లక్షల బీమా కల్పిస్తున్నారు,అయినప్పటికీ మోడీగారు ఫోటో ఉండకూడదని ఒక నేరో మైండ్ సెట్ తో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఆ స్కీమును ఇంట్రడ్యూస్ చేయకుండా ఈరోజు అడ్డుకుంటుంది.కానీ వచ్చే ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం వస్తుంది. వందకు వంద శాతం, 10 సంవత్సరాలు ఒక అవినీతి ప్రభుత్వాన్ని అహంకార ప్రభుత్వాన్ని అణిచివేత ప్రభుత్వాన్ని చూశారన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వంది సొల్లు ఎక్కువ సబ్జెక్టులు తక్కువ..ప్రస్తుత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయితే సొల్లు ఎక్కువ సబ్జెక్టులు తక్కువ సొల్లు ఎక్కువ డైవర్షన్ పాలిటిక్స్ చేసేది జీరో పంటలు ఎండిపోతున్నాయి.ఆరు గ్యారెంటీలు రైతు బంధు అన్నారు రైతుల అకౌంట్స్ లో 10 వేలు వేస్తామన్నారు, రైతు కూలీలకు 15 వేలు కౌలు రైతులకు ఇస్తామన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి 52 లక్షల వ్యవసాయ భూములు ఉంది. ఒక కోటి 52 లక్షల ఇప్పటివరకు నాలుగు కార్లు అయిపోయాయి వాళ్ళ ప్రభుత్వం వచ్చిన నాలుగు కార్లు అంటే 15,000 ఎకరాలకు తప్పున 90 వేల కోట్లు రైతులకు చెల్లించాలి. ఇప్పటివరకు 9,000 కోట్లు కూడా చెల్లించలేదు.. మొన్న కూడా బటన్ నొక్కిన నొక్కిన అంటున్నారు.కానీ చాలా అది కూడా మండలాలకి రెండు మూడు గ్రామాలే అక్కడక్కడ రెండు ఎకరాలు మూడు ఎకరాలకి తప్పితే అది కూడా స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని రాబోతున్నాయని ప్రజలు ఓట్లు అడిగితే చెప్పులు దండేస్తారేమో అని భయంతో ఏదో తూతూమంత్రంగా చేస్తున్నారు.??కొత్తగా రేవంత్ రెడ్డి గారి దగ్గర డైవర్షన్ పాలిటిక్స్ గతంలో హైదరాబాద్ అతి కొద్దిరోజుల్లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అన్నారు, కానీ ఇళ్ళులు కూల్చడం తప్పించి ఏమి చేయలేదు.. రైతులకు ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ఏ ప్రాజెక్టు చేయలేదు ఎల్ ఎల్ పీ నుంచి ఎంత వాటర్ రిజర్వాయర్ లిఫ్ట్ చేశావు ఆ మేడి గడ్డ బ్రిడ్జి, కుంగిపోయింది, దానికేమైనా రిపేర్లు చేశావా ఆ మోటార్లని ఏమైనా ఆన్ చేశావా గోదావరి నీళ్లు ఏమైనా ఆపి మనం ఉపయోగిస్తున్నామా సమగ్ర సాగు బ్యారేజ్ ఆల్రెడీ కంప్లీట్ అయింది అక్కడి నుంచి ఏమైనా నీళ్లు లిఫ్ట్ చేసుకున్నావా ఆ మొదలు పెట్టినటువంటి ఏదైతే స్వరంగం ఉందో ఆ ఎస్ ఎల్ బి సి చానల్ అది కూడా కూలిపోయింది. చేతకాక చేయడానికి స్తోమత లేక వంకలు. ప్రతి సంవత్సరం గత 10 సంవత్సరాలలో 2000 నుంచి 3000 టిఎంసిలు గోదావరి నుంచి సముద్రంలో కలిసిపోతున్నాయి. 2,000 నుంచి 3000 టిఎంసిలు మీ అందరికీ తెలుసు గోదావరి నదిలో నీళ్లు వచ్చేది కేవలం జూన్ జులై ఆగస్టు సెప్టెంబర్ నాలుగు నెలలే ఆ నాలుగు 3000 టిఎంసిలలో కనీసం 30 టిఎంసిలు కూడా మనం లిఫ్ట్ చేయలేదు.తెరాస , కాళేశ్వరం లక్ష కోట్లు 30 టిఎంసిలకు పెట్టింది ఇప్పటివరకు 25 టిఎంసిలు కూడా ఎత్తలేదు. ఆడో రకం ఈడో రకం అన్నట్లు ఉన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు వ్యతిరేకత వచ్చింది. వచ్చేసారి వచ్చే ఎన్నికల్లో వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని ప్రజలను కోరుకుంటున్నాం.బీజేపీని వొస్తే డబుల్ ఇంజన్ గవర్నమెంట్ ఉంటుంది. ట్రాన్స్పరెంట్ గవర్నమెంట్ ఉంటుంది. ఆ పారదర్శక గవర్నమెంట్ ఉంటుంది.కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటుంది.బీజేపీలో చుట్టమంటూ ఎవరూ ఉండరు అందరూ సమానులే ప్రజలే అంతిమం అభివృదే సాక్ష్యం, తెలంగాణకు స్వర్ణ యుగం రావాలంటే బీజేపీ ప్రభుత్వం రావలసిందిగా తెలియజేశారు..

# గాంధీ భవన్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




హైద్రాబాద్ జూన్ 19 (నగరనిజం న్యూస్ )ఫీషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరిగాయి.. ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ తో పాటు నేతలు రాహుల్ గాంధీ చిత్ర పటానికి పులమాలలువేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.స్వీట్స్ పంచి పెట్టారు.ఈ సందర్భంగా మెట్టు సాయి కుమార్ ఆద్వర్యం లోస్కూల్ పిల్లకి బుక్స్ తో పాటు పెన్ పెన్సిల్ లు నేతలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకుడు వీ హనుమంత రావు వీరితో పట్టు సెలబ్రేషన్స్ లో పాల్గొన్న ఎంఎల్సీ అమీర్ ఆలీఖాన్, కార్పొరేషన్ ఛైర్మెన్ రియాజ్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర క్షేత్రంలో ఉత్తమ దాంపత్య జీవన సాఫల్య పురస్కారములు ప్రదానం



హైదరాబాద్ జూన్ 19 (నగరనిజం న్యూస్ ) వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన,కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హోమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది..సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గణించిన న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెని లిమిటెడ్ రిటైర్డ్ బ్రాంచ్ మేనేజర్ సీతంరాజు సూర్య కుమార్ కరుణకు,సంస్కృతాంధ్ర భాషా కోవిదులు, వైదిక కార్యక్రమ నిర్వాహకులు, సుబ్బారావు అనురాధ కు, నందగిరి వీరభద్ర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు శ్రీనివాస్ శర్మ కళ్యాణికి, నిర్మల్ వాస్తవ్యులు శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి గారి ప్రియ శిష్యులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత, విశ్రాంత అధ్యాపకులు, గాదె ప్రమోద్ సరళలకు నలుగురికి ఉత్తమ దాంపత్య జీవన సాఫల్య పురస్కారములు మరియు వరంగల్ వాస్తవ్యులు శ్రీమయూరి నాట్య కళా క్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షులు నాట్యాచార్యులు కే అరుణ రాజ్ కుమార్ కి ఉత్తమ సాంస్కృ తిక నాట్య సేవా పురస్కారము శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీనిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు అందజేసి సత్కరించారు. నాట్య గురువుల యొక్క శిష్యులు చక్కని నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేశారు.పదాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ భావాలకు అద్దం పట్టేలా అభినయిస్తూ ప్రదర్శించిన నృత్యాంశములు అందరిని ఆకట్టుకున్నాయి.ఉత్తమ దాంపత్య జీవన సాఫల్యపురస్కార గ్రహీతలు సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో ఈ పురస్కారం అందుకోవడము ఆనందము గా మరియు గర్వము గా ఉన్నదని మరియు ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము లో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవము సందర్భముగా ప్రత్యేక పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య,నృత్య, ధార్మిక , ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని మరియు దేవాలయ అభివృద్ధికి మేమంతా సహకరిస్తామని అన్నారు. భైంసా వాస్తవ్యులు శ్రీ గుజ్జలవార్ సాయినాథ్ సంధ్య, ముత్యం సాంబశివరాజు సవిత, కొత్త వార్ శ్రీనివాస్ రమాదేవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బేగంపేట్ ఏబీవీపీ నగర అధ్యక్షుడిగా డా. నరేందర్ రెడ్డి

- **నూతన కమిటీనీ ప్రకటించిన ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డా:ఎన్.జానారెడ్డి**



హైదరాబాద్ జూన్ 19 (నగరనిజం న్యూస్ )అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్ సికింద్రాబాద్ జిల్లా, బేగంపేట్ శాఖ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. బేగంపేట్ నగర అధ్యక్షుడిగా డా. నరేందర్ రెడ్డిని , నగర కార్యదర్శిగా కొ్ర.పవన్ చౌహన్ లతో పాటు ఇతర విద్యార్థి పరిషత్ నాయకత్వ బాధ్యతలు మరియు వివిధ ఆయమాలు గతివిధుల బాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.%వవ% సందర్భంగా డా:ఎన్.జానారెడ్డి మాట్లాడుతూఏబీవీపీ గురించి ఏబీవీపీ చేసిన కార్యక్రమాల గురించి కొనియాడారు. విద్యార్థి సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపక్షం వలే ఏబీవీపీ నాయకత్వం వహిస్తుంది అని అన్నారు. మరియు మరియు ఇతర విద్యార్థి పరిషత్ నాయకత్వ బాధ్యతలు మరియు వివిధ ఆయమాలు గతివిధుల బాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు మరియు రాబోయే రోజుల్లో నగరంలో విద్యార్థి పరిషత్ ను ఎలా ముందుకు నడపాలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు.అనంతరం సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలకృష్ణ మాట్లాడుతూ బేగంపేట్ టౌన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం నుండి మొదలుకుంటే ఇప్పటివరకు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందే ఉంటుందన్నారు.

# కేసీఆర్ కుటుంబం దోపిడీపై ఈడి, సిబిఐ విచారణజరపాల్సిందే..

- **టీపిసిసి కార్యదర్శి గజ్జెల కాంతం**



హైదరాబాద్ జూన్ 19 (నగరనిజం న్యూస్ ) కేసీఆర్ కుటుంబం దోపిడీపై ఈడి, సిబిఐ విచారణజరపాల్సిందేనని టీపిసిసి కార్యదర్శి గజ్జెల కాంతం స్పష్టం చేశారు.గురువారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూదేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.కానీకేటీఆర్ లుచ్చా నా కొడకా జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు మతి స్థిమితం కోల్పోయి రేవంత్ రెడ్డి గారి పై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేస్తున్నారు కేటీఆర్ అని ఎర్రగడ్డ ఆసుపత్రికి పంపించాల్సి వస్తుందని హెచ్చరించారుకేటీఆర్ మూర?త్వం తో వ్యవహరిస్తున్నారు.తెలంగాణ ఉద్యమ ద్రోహులను పక్కన పెట్టుకొని నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు.సంస్కారం మరిచి కేటీఆర్ బూతులు మాట్లాడుతున్నారుకేటీఆర్ మిమ్మల్ని తీహార్ జైలుకు కాదు..రాష్ట్ర నడిబొడ్డున ఉరితీయాలన్నారు.రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలుతీసుకోవాలనుకుంటే అధికారంలోకి రాగానే కేసిఆర్, కేటీఆర్ ,హరీష్ ని జైలుకు పంపేవారు. ప్రధాని నుంచి సామాన్యుడి వరకు ...ఎవరు తప్పు చేసిన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయిదోపిడీకి పాల్పడిన వారి లక్ష్యంగానే తెలంగాణ ప్రజలు ఓటుతో సరైన రీతిలో తీర్పు ఇచ్చారుఈ కార్ రేసింగ్ లో 650 కోట్లు లెక్క లేకుండా సదరు కంపెనీ తో ఒప్పందం, ఎన్నికల కోడ్ ఉల్లంఘించి కార్ రేసింగ్ లావా దేవీలు జరిపారన్నారు.కేబినెట్ ఆమోదం.. ఆర్బిఐ అనుమతి పొందాకే డబ్బులు ట్రాన్స్ఫర్ చేసే వీలు ఉంటుందన్నారు.నిబంధనలు తుంగలో తొక్కి లండన్ కి 50 కోట్లు ట్రాన్స్ఫర్ చేశారుకార్ రేసింగ్ లో లావాదేవీ లతో బిఆర్ఎస్ 40 కోట్ల ఫండింగ్ , చుట్టూ పక్కల ఉన్నటువంటి భూములను ఇష్టానుసారం దోచుకున్నారుపదేళ్లు కేసిఆర్ కుటుంబం యదేచ్ఛగా రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు.తెలంగాణలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతోందికేటీఆర్ కి కోర్టులు, చట్టాలు అంటే గౌరవం లేదు,రామోజీ రావు బెదిరించి ప్రతి ఏడాది 50 కోట్లు తీసుకున్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు .మంత్రి హోదాలో పార్క్ హయత్ లో సినిమా ఇండస్ట్రీ వాళ్ళతో ఇల్లీగల్ పనులు నిజం కాదా?సినిమా హిరోయిన్ ను బెదిరించి పార్క్ హయత్ 820 రూమ్ కి తీసుకొచ్చింది వాస్తవం కాదా? పార్కు హయత్ హొటల్ కి ఆర్మూర్ ఎమ్మెల్యే హిరోయిన్ ను కారులో తీస్కొని వచ్చింది వాస్తవం కదా?అని ప్రశ్నించారు.ప్రభాకర్ రావు అండ్ కోని అడ్డం పెట్టుకొని 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ చేశారుఇండస్ట్రీలోని ప్రతి హిరోయిన్ ఫోన్ ట్యాపింగ్ చేశారుజ్యువెలరీ షాపులను బెదిరించి కోట్లకు కోట్లు దండుకున్నారుడీజీపీ,ప్రభాకర్ రావు కలిసి మావోయిస్టుల పేరుతో ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడ్డారుదేశానికి,రాష్ట్రానికి ప్రమాదం అని తెలిస్తేనే ఫోన్ ట్యాపింగ్ వంటి చర్యలకుపూనుకుంటారన్నారు.కేసీఆర్ కుటుంబ దోపిడీని సినిమా సీరియల్ ఎపిసోడ్ రూపంలోబయటపెడతమన్నారు.ఈసందర్భంగా దేశానికి కాబోయే ప్రధాని మంత్రి రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజానీకం తరపున హృదయ పూర్వక శుభాకాంక్షలుతెలిపారు.

# రెండుసార్లు ప్రధానమంత్రి పదవి త్యాగం చేసిన రాహుల్ గాంధీ కుటుంబం- యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి





- **దేవరకద్ర మండల కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**
- **రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం**
- **దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూదిరెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి**

జూన్ 19(నగరనిజం ప్రతినిధి):రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూది రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే కాంగ్రెస్ నాయకుల లక్ష్యమని అన్నారు.రాహుల్ గాంధీ కుటుంబం మొత్తం దేశ సేవ కొరకే వారి జీవితాలను అంకితం చేసిందని ఈ సందర్భంగా తెలిపారు.బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని అన్నారు.దేశానికి రెండుసార్లు ప్రధాన మంత్రి అయ్యే అవకాశం ఉన్న త్యాగం చేసిన గొప్ప కుటుంబం రాహుల్ గాంధీ ది అని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంజల్ రెడ్డి,కౌకుంట్ల మండల యూత్ అధ్యక్షుడు నరేష్,కోన రాజశేఖర్,కుమ్మరి బాలరాజు,గౌని రాము,బుచ్చన్న,ప్రేమ్,ప్రకాష్, వెంకటేష్,కిరణ్,రామాంజనేయులు,డాక్టర్ శరత్ చంద్ర,ఆస్పత్రి సిబ్బంది,ప్రజలు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే పరిశ్రమలను ముట్టడిస్తాం

- **శివసేన పార్టీ నాయకుల హెచ్చరిక**




చౌటుప్పల్ జూన్ 19 (నగర నిజం) : యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వటం లేదని స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వని పరిశ్రమలను ముట్టడించి శివసేన పార్టీ సత్తా చాటుతామని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు వెంకటేష్ బాతరాజు, పూస శ్రీనివాస్ హెచ్చరించారు.చౌటుప్పల్ స్థానిక జి.యం. కాంప్లెక్స్లోని మొదటి అంతస్తులో శివసేన యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయాన్ని ప్రారంబించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకుంది నీళ్లు, నిధులు, నియామకాల కోసమే, కానీ నేడు స్థానికేతరులకు ప్రాధాన్యత ఇస్తూ, తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వటం లేదని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా పరిశ్రమల యజమానులు నాటకాలు ఆడుతున్నారని దీనిని శివసేన తీవ్రంగా పరిగణించి ఉద్యమాలకు సిద్ధమౌతున్నామని తెలిపినారు.ఈ కార్యక్రమములో కార్యాలయ ప్రముఖ్ శివ, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వినోదుల నర్సింహ్మారావు, జిల్లా నాయకులు ఏర్వ వెంకటయ్య, తత్తరి ఆషిష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

- **గ్లోబల్ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్..**
- **మొయినాబాద్ లో విద్యార్థులతో ర్యాలీ..**

మొయినాబాద్ ...యోగా సంపూర్ణ ఆరోగ్యకరమైనదని ఆసనాలు అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని గ్లోబల్ ఫార్మసి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పేర్కొన్నారు ఈనెల 21వ తేదీని దినోత్సవం జరుపుకోవాలని అన్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్లోబల్ ఫార్మసీ కళాశాల విద్యార్థులతో అధ్యాపకులు యోగ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ ఆరోగ్యం తో పాటు సంపూర్ణ మానవ అభ్యున్నతిని యోగ ద్వారా సాధించుకోవచ్చునని సూచించారు ఇది ప్రజల్లో వ్యాప్తి చెందేలా అందరం లక్ష్యంగా ముందుకు ప్రజలలో అవగాహన కల్పి తీసుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ విద్యార్థులతో ర్యాలీలో యోగ పై ప్రతిజ్ఞ నిర్వహించారు కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ ప్రొఫెసర్ శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రేరణాత్మక నినాదాలతో యోగ ఒకే భూమి ఒకే ఆరోగ్యం అనే అంశంతో మానవులు ముందుకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు కళాశాల బృందం అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఫార్మసి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఫోటో రైటర్... మొయినాబాద్ చౌరస్తాలో యోగ దినోత్సవం సందర్భంగా గ్లోబల్ కళాశాల ఫార్మసీ విద్యార్థులు నిర్వహించిన ర్యాలీల మాట్లాడుతున్న ప్రొఫెసర్ రెహమాన్.

# విద్యార్థులు ఉన్నత విద్యతో అభివృద్ధి చెందాలి..

- **ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్ గౌడ్.**

మొయినాబాద్..ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ నాణ్యమైన విద్యను అభ్యసించాలని అజిత్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు గురువారము మండల మున్సిపల్ పరిధిలోని ఆయా పాఠశాలల్లో కేఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు కేఎంఆర్ ఫౌండేషన్ వారిని అభినందిస్తూ సన్మానించారు అనంతరం అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నాణ్యమైన విద్యుత్ తో పాటు ఉన్నత విద్య అభ్యసించేందుకు కృషి చేసుకోవాలని తెలిపారు ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉన్నప్పటికీని పిల్లల తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు చేదోడు వాదోడుగా ఉన్నప్పుడే విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి ఆలోచన ముందుకెళ్తారని తెలిపారు విద్యార్థులను కేవలం పాఠశాలలకు పంపిస్తున్నామని ఊహించుకొని ఉండకుండా ప్రతిరోజు వారి నడవడికలను తెలుసుకొని మంచి పిల్లల భవిష్యత్తుకు కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కె ఎం ఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ సంతోష్ కుమార్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి రామచంద్రయ్య మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైటర్... విద్యార్థులకు నోటుబుక్కులు అందజేస్తున్న కేఎంఆర్ ఫౌండేషన్ బృందం.

# అంతర్గత మురికి కాలువలకు.సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



మేడ్చల్, జూన్ 19( నగర నిజం) మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో కిష్టాపూర్ లోని వీకర్ సెక్షన్ కాలనీ, అర్చన కాలనీలో రూ.37.50 లక్షల సిఅండ్ఐజిఆర్ఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న పలు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి, మేడ్చల్ పురపాలక మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, మేడ్చల్ పురపాలక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షులు గోమారం రమణారెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు. కిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీలో రూ.16 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు అర్చన కాలనీలో రూ.16.75 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులు, కిష్టాపూర్ గ్రామ పరిధిలో రూ.4.75 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్డు నిర్మాణ పనులు నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో పూడూరు ఎఫ్ఎసిఎస్ డైరెక్టర్ వేముల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తొంట యాదయ్య, ప్రభు, తొంట సుధాకర్, అర్చన కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ చారి, కాలనీవాసులు కమలాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గంగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంత రెడ్డి, సత్యనారాయణ, మల్లారెడ్డి, వేముల రంజిత్ రెడ్డి తదితరులు.

# మేడ్చల్ జిల్లా రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

- **కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన:- పిఎసిఎస్ చైర్మన్లు**
- **రైతు భరోసా నిధులు విడుదల చేయకుంటే రైతులతో కలిసి ధర్నా నిర్వహిస్తాం**





మేడ్చల్ జూన్ 19 (నగరం నిజం) తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను రైతుల అకౌంట్లో వేస్తున్నారు కానీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఏ ఒక్క రైతు అకౌంట్లో రైతు భరోసానిధులను జమ చేయడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రతి జిల్లాలో రెండు విడతల రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగింది మేడ్చల్ జిల్లాలో ఒక్కసారి కూడా రైతు భరోసా నిధులు జమకాలేదు. రైతుల పక్షాన మేడ్చల్ జిల్లాలోని పిఎసిఎస్ చైర్మన్లు,ఎఫ్ఎసిఎస్ చైర్మన్లు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్, డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేశారు . రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం సగం మంది రైతులకు రుణమాఫీ చేసింది గతంలో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం సగం రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి మిగతా సగం రైతుల యొక్క రుణమాఫీ చేయలేదు, మిగిలిన రైతులకు సహితం పూర్తిగా రుణమాఫీ చేయాలని విన్నవించారు మేడ్చల్ జిల్లాలో రైతులు వ్యవసాయం చేయడం లేదా మేడ్చల్ జిల్లాలో రైతులు వ్యవసాయం చేయడం లేదా పంటలు పండించడం లేదా మేడ్చల్ జిల్లాలో రైతులు లేరా మేడ్చల్ జిల్లా తెలంగాణలో లేదా ఎందుకు ఇంత పక్షపాతం చూపడం జరుగుతుంది గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రాజకీయ భవిష్యత్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ సభ్యులుగా గెలిపించిన ప్రజలు అదే ఈ రోజు మిమ్మల్ని పీసీసీ ప్రెసిడెంట్ స్థాయికి ముఖ్యమంత్రి స్థాయికి తీసుకెళ్లడం జరిగిందని , ఆ స్థాయికి తీసుకెళ్లిన మేడ్చల్ మల్కాజ్గిరి రైతులను ప్రజలను మరిచిపోవడం చాలా బాధాకరమైన విషయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా రైతులను గుర్తుపెట్టుకుని ప్రతి ఒక్క రైతు అకౌంట్లో రైతు భరోసా వెయ్యాలని పార్టీలకు అతీతంగా రైతుల తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. రైతుల అకౌంట్లో రైతు భరోసా డబ్బులు వేయకుంటే భారీ ఎత్తున ధర్నా చేస్తాంరెండు మూడు రోజుల్లో రైతుల్లో అకౌంట్లో డబ్బులు వెయ్యనట్లయితే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని పిఎసిఎస్ చైర్మన్లు. షామీర్పేట్ చైర్మన్ మధుకర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ డబ్బిల్ పూర్ సురేష్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ ,బోరంపేట్ బాల్ రెడ్డి,పి ఎస్ ఏ చైర్మన్ మేడ్చల్ రందీప్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కీసర ప్రభాకర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్,పూడూరు చైర్మన్ సుధాకర్ రెడ్డి రైతులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు

# అంతర్జాతీయ యోగా కౌంట్ డౌన్ ఈవెంట్లో పార్టీలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొనాలి

- మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు:- జల్లి శైలజ హరినాథ్



మేడ్చల్ జూన్ 19 (నగర నిజం)భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో ఈ రోజు పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జీ.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జూన్ 20న నిర్వహిస్తున్నటువంటి అంతర్జాతీయ యోగా కౌంట్ డౌన్ ఈవెంట్లో మేడ్చల్ మున్సిపాలిటీ నుండి పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ గార్డెన్స్ మేడ్చల్ కే.ఎల్.ఆర్ లో బిజెపి మేడ్చల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి లవంగ శ్రీకాంత్,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి,బొజ్జ రాఘవ రెడ్డి,బండి విష్ణు గౌడ్,బొజ్జ వంశీ రెడ్డి,మహేష్ గౌలికర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యా కమీషనర్ను కలిసిన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు



మొయినాబాద్ , 19 జూన్(నగర నిజం): తెలంగాణ రాష్ట్ర పాఠశాలల కమిష్ నర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఎడ్యుకేషన్ నవీన్ కొలాస్ను తెలంగాణ రాష్ట్ర ఎస్టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు దేవరకొండ సైదులు, యూ.పోచయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషనర్, డైరెక్టర్గా నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో ఆయనను గురువారం మర్యాదపూర్వకంగా కార్యాలయంలో వారు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు కమీషనర్తో రాష్ట్రంలోని సమస్యలను తెలియవరుస్తు ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల పోస్టులకు ప్రమోషన్లు కల్పించాలని కోరారు. విద్యా సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆరో తరగతిలో ఉన్న ఖాళీ సీట్ల కోసం దరఖాస్తు చేసుకోండి...

- ప్రిన్సిపాల్ విష్ణుప్రియ



కందుకూరు,జూన్ 19 : కందుకూరు మండలంలోని నేదునూరు గ్రామంలో మోడల్ స్కూల్లో ఆరవ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విష్ణుప్రియ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 21 వరకు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 23న మధ్యాహ్నం పాఠశాల ఆవరణలోనే రాత పరీక్ష నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామని ఆమె పేర్కొన్నారు.ఆసక్తి గల విద్యార్థులు మోడల్ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.విద్యార్థుల నుండి దరఖాస్తులను పాఠశాలకందుకూరు మండలంలోని విద్యార్థులకు గొప్ప అవకాశం అని,నేదునూరు మోడల్ స్కూల్,కళాశాలలో ఆరోతరగతి చదవడానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆసక్తి ఉన్న విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి 21జూన్ 2025 శనివారం వరకు అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఆశక్తి గల విద్యార్థులు మోడల్ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 23జూన్ 2025 సోమవారం రోజున మధ్యాహ్నం 2గంటలకు రాత పరీక్ష నిర్వహించబడుతుందని అన్నారు.ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.హాస్టల్ వసతి లేదని ఆమె స్పష్టం చేశారు.

# అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

- కంజామల్పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి



( నగర నిజం) జూన్ 19 ప్రతినిధి శ్రీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఖాంజామల్పూర్ గ్రామంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు మంజూరైన మొదటి విడత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి మరియుమాజీ సర్పంచ్ నరేష్, నాయకులు సిద్ధారెడ్డి, నగేష్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





ఖమ్మం: జూన్ 19, ( నగర నిజం బ్యూరో):ఖమ్మం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవ్ రెడ్డి భవన్ మరియు ఖమ్మం ఎం పి రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయం లో ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గారు మరియు కొప్పుల.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో లోక్ సభ పక్షనేత, ఏ ఐ సి సి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్లి ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ఎం ఎల్ సి లు పొట్ల.నాగేశ్వరరావు మరియు బాలసాని లక్ష్మీనారాయణ, అనుబంధ సంఘాల నాయకులు కార్పొరేటర్లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ శ్రీ రామకృష్ణ ధ్యాన మందిరం లో యోగా దినోత్సవం వేడుకలు



హన్మకొండ జూన్ 19.2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హనుమకొండ శ్రీ రామకృష్ణ ధ్యాన మందిర్ లో బహుమతి వితరణ:2025 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హనుమకొండ శ్రీ రామకృష్ణ ధ్యానమందిర్ లో నిర్వహించబడిన "సూర్య నమస్కార మారథాన్" పోటీలలో సీనియర్స్ నుండి విజేతలైన మాధవి, శ్వేత, శ్రీకళ ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా ఎంపికయ్యారు అట్లే, జూనియర్స్ విభాగం నుండి నియతి, మరియు యశస్విని ప్రథమ, ద్వితీయ పురస్కారాలకు ఎన్నికయ్యారు.శ్రీ రామకృష్ణ సేవా సమితి పక్షాన అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి కె.వి.రావు, యోగా గురూజీ ఆంజనేయులువిజేతలను శాలువాతో సత్కరించి, ప్రోత్సాహక బహుమతులను అందజేసారు.

# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

- సర్క్యులర్లు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ.ఇంటర్ విద్యాశాఖ అధికారులు
- టి యు డబ్ల్యు జే (టీజేఎఫ్) కృషితో జర్నలిస్టు పిల్లలకు లబ్ధి



ఖమ్మం జూన్19: ( నగర నిజం బ్యూరో): ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లు విద్యాశాఖ అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు స్పందించారు. 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్, ఎయిడెడ్ విద్య సంస్థలలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ డి ఈ ఓ సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు సర్క్యులర్ ను జారీ చేశారు.తక్షణమే అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఆదేశాలను అమలు చేయాలని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు సర్క్యులర్ కాపీలను పంపించారు.జర్నలిస్టుల పిల్లలకు ప్రయోజనం చేకూరే విధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఫీజు రాయితీ సర్క్యులర్ కాపీలను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబుకు అందజేశారు. జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు సర్క్యులర్ కాపీలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఫీజు రాయితీని పొందాలని టి యు డబ్ల్యు జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. తమ యూనియన్ చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది. జర్నలిస్టులు ఫీజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలిజిల్లాలోని పలు ప్రైవేట్ విద్య సంస్థలు ఫీజు రాయితీ సర్క్యులర్ ఆదేశాలను అమలుపరుస్తున్నందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు. జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంకా అమలు చేయని విద్యాసంస్థలు ఏమైనా ఉంటే తక్షణమే స్పందించి ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.జులఅ

# లైఫ్లైన్ తులసి హాస్పిటల్లో ఇద్దరు సోదరీమణులకు బారియాట్రిక్



నగర నిజం న్యూస్ జూన్ 19 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్సమగ్ర వైద్య సేవలను అందించడంలో ప్రసిద్ధి చెందిన లైఫ్ లైన్ తులసి హాస్పటల్ ఒక సంచలనాత్మక విజయం సాధించారు.ఇద్దరు విదేశీ సోదరీమణులకు బేరియాట్రిక్ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు.తద్వారా వారికి ఆరోగ్యం శక్తికి కొత్త మార్గాన్ని అందించింది.36,29, సంవత్సరాల గల ఈ సోదరిమణులు ఒకరు 106.6 కిలోలు మరొకరు 91.8 కిలోల బరువు కలిగి ఉన్నారు. అనారోగ్యకరమైన ఉపకాయం కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను సవాళ్లను ఎదుర్కొంటున్నారు.హాస్పిటల్ చైర్మన్ %డ% చీఫ్ సర్జన్ డాక్టర్ జెఎస్ రాజ్ కుమార్, బారియాటరిక్ సర్జన్ %డ% జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిరుద్ రాజ్ కుమార్ సారథ్యంలో ఈ శస్త్ర చికిత్స మంగళవారం ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తి అయ్యాయి.ఈ మైలురాయి సాధించడం గురించి డాక్టర్ జె ఎస్.రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉభకాయానికి ఆలస్యం చేయకుండా చికిత్స చేయాలని ఇది ఆకస్మిక గుండెపోటు అధిక రక్తపోటు మూత్రపిండాల వ్యాధులు ఇతర ప్రాణాంతక పరిస్థితులకు దారితీసి ఒక టైం బాంబ్ వంటిదని సాంప్రదాయ పద్ధతుల ద్వారా బరువు తగ్గడానికి కష్టపడుతున్న అధిక ఉబకాయం ఉన్న రోగులకు బేరియాట్రిక్ మోటోబాలిక్ శస్త్ర చికిత్స శాస్త్రీయంగా నిరూపితమైన పరిష్కారమని అన్నారు.శస్త్ర చికిత్స తర్వాత ఇద్దరు సోదరీమణులు వారి పరిస్థితుల్లో ఆశాజనకమైన మెరుగుదలను కనబరిచారు. అధిక రక్తపోటు స్లిప్ కొవ్వు కాలేయం,కీళ్లనొప్పులు తగ్గాయి అన్నారు.డాక్టర్ అనిరుద్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇది కేవలం శస్త్రసికిస విజయం మాత్రమే కాదు సోదరీమణులకు ఆరోగ్యకరమైన సంపూర్ణమైన జీవితానికి నాంది రాబోయే నెలల్లో వారు స్థిరంగా బరువు తగ్గడం మొత్తం ఆరోగ్యం శక్తి గణనీయంగా మెరుగుపడుతుందని ఆశించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ డాక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...



మెదక్ బ్యూరో నగర నిజం:తూప్రాన్, జూన్ 19:తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని సంబరాలను జరుపుకున్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో తూప్రాన్ మండలం, మున్సిపల్ కాంగ్రెస్ శ్రేణులు కలసి బాణాసంచా పేల్చి బర్డే కేక్ కట్ చేసుకుని నోరు తీపి చేసుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో మహిళా ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, మండల నాయకులు జింక మల్లేశం, సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పంచాయతీరాజ్ ఏఈ రిజ్వాన్ వివాహ రిసెప్షన్ కి హాజరైన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక నియోజకవర్గం, జూన్,19,(నగర నిజం): సిద్దిపేట బాలాజీ గార్డెన్ లో దుబ్బాక పంచాయతీరాజ్ ఏఈ రిజ్వాన్ వివాహ రిసెప్షన్ కి హాజరైన అతన్ని ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

20 శుక్రవారం,జూన్,2025

# గజ్వేల్లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- పండ్లు పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం
- టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ,జూన్ ,19, (నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గజ్వేల్ పట్టణంలోని కేసరి హనుమన్ దేవాలయంలో పూజలు నిర్వహించి కేకు కట్ చేసి. అన్న ప్రసాద వితరణ చేసి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ అన్ని అసమానతలతో పోరాడటం రాహుల్ గాంధీ వ్యక్తిత్వం అన్నారు బడుగు బలహీన అణగారిన వర్గాల పక్షాల నిలబడాలన్నది రాహుల్ గాంధీ దృక్పథం త్యాగం వారసత్వం పోరాటమే ఆయన తత్వం అన్నారు. రేపటి భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ మరియు నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా ఈ రెండు సంస్థల విధివిధానాలు మరియు వ్యూహాలను రూపొందించడంలో రాహుల్ గాంధీ ముఖ్య పాత్ర పోషించారని. 2004 మరియు 2009 రెండు పర్యాయాలు ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కిందన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశవ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జూడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి అన్నారు భారతదేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసి కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి దానికి అండగా నిలుస్తున్న ఏకైక వ్యక్తి యువ కిశోరుడు భవి భారత ప్రధాని రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశంలో విద్య ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు శ్రమించి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తేవాలని అన్నారు గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జయాల వేణుగోపాల్, తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి, భూమ్ రెడ్డి హనుమంతరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, రాజలింగం గౌడ్ ,శాంతం స్వామి బుచ్చిరెడ్డి, నాయకులు నాయకం శ్రీనివాస్ మంగలి యాదగిరి, మంగలి స్వామి, కుమ్మరి నందన్, నవీన్ గౌడ్, ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కృష్ణాపూర్ నాయకులు నాయిని శ్రీనివాస్ అరికెల స్వామి, నిమ్మరాజు రవి, నాయిని నరసింహులు, సందనమైన అశోక్, నాయిని వెంకటేష్ ,బానోతు నరేందర్ నాయక్ బానోతు రాజు నాయక్, నాయిని లింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో...శకునిలా మారిన మైనంపల్లి హన్మంతరావు

- మల్కాజిగిరిలో చెల్లని రూపాయి గజ్వేల్ లో చెల్లుతుందా...?
- ఎంపీ ఎన్నికల్లో...గజ్వేల్ లో కాంగ్రెస్ కు పెరిగిన ఓట్లు
- మెదక్ లో తగ్గడానికి కారణమేమిటి...?
- సిద్దిపేట జిల్లాలో గ్రూపులను ప్రోత్సహిస్తున్న మైనంపల్లి...
- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి వ్యతిరేకంగా దుష్ప్రచారం సహించేది లేదు...



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్,19,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మైనంపల్లి హన్మంతరావు శకునిలా మారి గ్రూపు రాజకీయాలు ప్రోత్సహిస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నట్లు గజ్వేల్, కొండపాక, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, పరశురాం తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గజ్వేల్ తో పాటు సిద్దిపేట జిల్లాలో గ్రూపు రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారి నామినేటెడ్ పోస్టుల భర్తీకి అడ్డం పడుతున్నట్లు ఆరోపించారు. పార్టీ బలోపేతానికి కష్టపడిన కార్యకర్తలను కాకుండా కొందరిని ప్రోత్సహిస్తూ కోటరీ ఏర్పాటు చేసుకున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేయడం తగదని నిలదీస్తూ, మల్కాజిగిరిలో చెల్లని రూపాయి ఇక్కడ ఎలా చెల్లుతుందని నిలదీశారు. అయితే ఎంపీ ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో 32971 ఓట్లు పెరగగా, మెదక్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నచోట 31538 ఓట్లు ఎందుకు తగ్గాయో...? ఆయన చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే తన నియోజకవర్గ%శీ% మల్కాజ్గిరిలో కూడా మూడో స్థానానికి పడిపోయినట్లు గుర్తు చేశారు. భూస్వామి కుటుంబం నుండి వచ్చిన తూముకుంట నర్సారెడ్డి రాజకీయాల్లో ఆస్తులు, 100కు పైగా వ్యవసాయ పొలాలు కోల్పోగా, గజ్వేల్ లో కెసిఆర్ ను ఎదుర్కొంటూ ప్రతిక్షణం కార్యకర్తలకు అండగా ఉంటున్న ఆయనను టార్గెట్ చేస్తుండడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పెద్దన్నలా వ్యవహరించాల్సిన మైనంపల్లి హన్మంతరావు కొంతమందిని వెంటేసుకుని తిరుగుతూ తన పరువు తీసుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు కాకుండా స్వచ్ఛమైన రాజకీయం చేస్తే తాము ప్రోత్సహించే వారమని, కానీ ఆయనలో ఒక విధమైన అహంకారం, పెత్తందారి పోకడ కనిపిస్తుందని అన్నారు. కాగా నర్సారెడ్డితో పాటు ఇక్కడి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సొంత డబ్బు ఖర్చుపెట్టి పార్టీ పటిష్టతకు కృషి చేస్తుండగా, తమపై పగబట్టిన ఆయన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. అయితే సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ ప్రతిష్ట పెంచాల్సిన ఆయన అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పార్టీని చేజేతులా భూస్థాపితం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పార్టీ అభివృద్ధికి కలసివస్తే సహకరిస్తామని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ అడ్డంకిగా మారితే ఆయన వ్యవహరిస్తున్న తీరును అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొంటూ తాము నామినేటెడ్ పదవుల కోసం ఎవ్వరికి నయా పైసా ఇవ్వలేదని వారు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మర్కూక్ మండల అధ్యక్షులు కనకయ్య , జగదవపూర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,సీనియర్ నాయకులు సాజిద్ బేగ్, రవీందర్ గుప్తా, కుకునూరు పల్లి రవి, గుంటుకు శీను ,గాడిపల్లి శీను, జంగం రమేష్ గౌడ్, అజ్గర్, జింక మల్లేశం, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, కన్నా యాదవ్, అరుణ్, బాలు, అంజాత్, తోపాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# నూతన బిజెపి కుకునూరుపల్లి మండల కమిటీ నియామకం

కుకునూరు పల్లి మండలం, జూన్,19,(నగరనిజం): బిజెపి రాష్ట్ర శాఖ, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు కుకునూరు పల్లి మండల కమిటీనీ నియమించినట్లు కుకునూరు పల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని నియమ నిబంధనలు పాటించాలని మరియు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో మండలంలోని మెజార్టీ స్థానాల్లో గెలిచే విధంగా ప్రతి కార్యకర్త ప్రతిపదాధికారి క్రమశిక్షణతో పనిచేయాలని అన్నారు .కుకునూరుపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులుగా దాసరి స్వామి, మందరాజు, గట్టు అనిల్, సున్నం అశోక్, ప్రధాన కార్యదర్శులుగా బోనాల రాజు ,రెడ్డమైన నాగరాజు, సెక్రటరీలుగా గుర్రాల స్వామి దొంతి సత్తయ్య, బట్టు ప్రేమ్ చందర్ రెడ్డి, రాగం రమేష్ యాదవ్, ట్రెజరీగా మలిపెద్ది రమేష్ మరియు 30 మంది కమిటీ సభ్యులు కమిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం జరిగింది, ఈ కమిటీ తక్షణమే అమలుకు వస్తుందని ఒక ప్రకటన లో తెలిపారు

# డీఎస్పీ ఆధ్వర్యం లో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు...

- దీన్ని దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలె :డీఎస్పీ నరేందర్ గౌడ్



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్, జూన్ 19 : మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ కార్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ను డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశం డీఎస్పీ మాట్లాడుతూ నేటి రోజుల్లో సైబర్ క్రైమ్ విపరీతంగా పెరిగిపోవడం జరిగింది దీన్ని దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియచేసారు. కొన్ని ముఖ్య అంశాలను వివరిస్తూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఒక కంపెనీ నుండి మీకు బహుమతి వచ్చింది అని మీ ఆధార్ నంబర్, బ్యాంక్ అకౌంట్ నంబర్ అడగడం చేస్తున్నారు, ఆన్లైన్ గేమ్ లు ఆడడం, సోషల్ మీడియాలో ఫోన్ కాల్ ద్వారా పరిచయాలు చేసుకొని బ్లాక్ మెయిల్ చేయడం, ఫోన్ డేట బ్లాక్ చేయడం, కొంతమంది పోలీస్ డ్రెస్ లు వేసుకొని మేమే పోలీసులమని బెదిరించి వారి నుండి వసూళ్లు చేయడం, ఫోన్ పే గూగుల్ పే ద్వారా కొన్ని డబ్బులు పంపి తిరిగి ఫోన్ చేసి మా డబ్బులు మీ ఖాతాలో పడ్డాయని మభ్యపెట్టి వారి నుండి తిరిగి డబ్బులు పంపాలని లాంటివి చేస్తూ ప్రజల దాచుకున్న డబ్బులను సైబర్ నేరగాళ్లు కొల్లగోతున్నారు, వాట్స్ యాప్ గ్రూపుల్లో ఒక లింక్ పెట్టడం తెలియని వారు లింకు ఓపెన్ చేయడం తో డబ్బులు పోయాయని గగ్గోలు పెట్టడం ఇలాంటి సంఘటనల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇందులో సిఐ. రంగ కృష్ణ, ఎస్ఐ శివానందం లు ఉన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్లో బిజెపి నేతల సమావేశం...




మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్, జూన్ 19 :మెదక్ జిల్లా మున్సిపల్ కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో వికసిత్ సంకల్ప సమావేశాన్ని బిజెపి మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ హాజరైనారు, వారు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో నరేంద్ర మోడీజీ సు పరిపానలలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, సి. సి. రోడ్లు, ప్రకృతి వనాలు, స్మశాన వాటికల నిర్మాణం, ఉపాధి హామీ ద్వారా రహదారులు చేపట్టడం జరిగిందన్నారు, ముఖ్యంగా ఆడపిల్లల సంక్షేమం కోసం సుకన్య యోజన, యువకుల కోసం పీఎం. జేజేవై, రైతుల కోసం పిఎం కిసాన్ యోజన వివిధ రకాల ప్రమాద బీమా పథకాలను పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండడం జరిగిందన్నారు, గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన ఘనత బిజెపి నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు, రాష్ట్రాలలో కేంద్రం వాటా కింద రేషన్ బియ్యం ఒక్కొక్కరికి 5కిలోలు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కేంద్రం వాటా ఉన్నదని రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు పథకాలను మరుగున చేస్తున్నాయని ఈ సమావేశంలో గుర్తు చేశారు, తెలంగాణ లో వచ్చే స్థానిక సమరంలో ప్రతి చోట పోటీ పోటీకి సిద్ధమవుతున్నా మన్నారు, దీని దృష్ట్యా జిల్లాల మండలాల, మున్సిపల్ నాయకులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను గడప గడపకు చేరవేసేలా ప్రచారంలో భాగంగా కృషి చేయాలని పేర్కొన్నారు. బిజెపి కార్యకర్తలు స్థానిక సమరంలో ప్రతి ఒక్కరూ శాయశక్తుల కష్టపడి పని చేయాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కోఆర్డినేటర్ నత్తి మల్లేష్ ముదిరాజ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సంఖ్య యాదిగిరి, తూప్రాన్ మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య, మనోహర్వాద్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మహిళా నాయకురాలు సీతామాలక్ష్మి, తాటి విట్టల్, మహేష్, స్వర్గం మురళి, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి: డి హెచ్ పి ఎస్

- విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి.




జవహర్ నగర్ కాప్రా నగర నిజం. న్యూస్ జూన్ 19 ): కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె యేసు రత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 2 వ మహా సభలను రాష్ట్ర అధ్యక్షులు కే యేసు రత్నం ఆవిష్కరించారు. గాలం లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశం ముఖ్యఅతిథిగా హాజరైన దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ... దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని తెలిపారు. రాజ్యాంగన్ని రద్దు చేసి మణుధర్మ శాస్త్రన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి రిజర్వేషన్స్ రద్దు చేయాలని చూస్తుందని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రయివేట్ రంగం లో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం పేదలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి పథకాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని అన్నారురాష్ట్ర అధ్యక్షులు కే యేసు రత్నం మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న చేవెళ్ల డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాలను రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రైవేటు పాఠశాల విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సైతం విద్యాక చట్టం అమలుపై ప్రభుత్వం చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభలు జులై 7, 8 తేదీల్లో పి ఆర్ ఆర్ ఏ సి కన్వెన్షన్ , హంటర్ రోడ్ వరంగల్ లో జరగనున్నాయి ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రతినిధులు పాల్గొన్నారు జరగనున్నాయి. ఈ సమావేశంలో కే సాదేవ్, వై ఉషాశ్రీ , నర్సింగరావు, సాయిలు, బొట్టు రమేష్, మహేష్, సదానందం, రజిని, కోమల తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధుడు అదృశ్యం.

- పీఎస్ లో ఫిర్యాదు చేసిన మనవడు.



జవహర్ నగర్ జూన్ 19 ( నగర నిజం. న్యూస్): వృద్ధుడు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమ్మిగడ్డ భరత్ నగర్ కాలనీకి చెందిన పగల్ల వెంకన్న కుటుంబం నివసిస్తూ ఉంది. వెంకన్న కుమార్తె వివాహానికి ఈనెల నాలుగో తేదీన తన మామ అయిన నల్ల తీగల నరసయ్య (85) మనమరాలు వివాహం కోసం జమ్మిగడ్డ భారత్ నగర్ కాలనీకి వచ్చాడు. ఈనెల ఆరవ తేదీన ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. అతని కోసం సమీప ప్రాంతాల్లో వెతికినా బంధువుల వద్ద వెతికినా చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు మనవడు పగల్ల అఖిల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గజ్వేల్ పట్టణంలోఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్,19,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద మన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మన ప్రియతమ నాయకులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ మాత శిశువు ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది .అలాగే స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తాలో కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్బుక్స్ పెన్ను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ,తెలంగాణ రాష్ట్ర యూత్ ఉపధ్యక్షురాలు ఆకాంక్ష రెడ్డి, గజ్వేల్ టౌన్ అధ్యక్షులు మొనగారి రాజు, నంగునూరు సత్యనారాయణ ,కొండపాక ఏఎం సి చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, గాడి పల్లి శ్రీనివాస్, గుంటుక శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్ సమీర్, జంగం రమేష్ గౌడ్, కన్నా యాదవ్ ,యూత్ అధ్యక్షులు అజార్, ఇదిగాని శివులు, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్ ,అస్గర్, రాజు యాదవ్, ఉమేష్ యాదవ్, సురేష్, బూరుపల్లి వెంకటయ్య, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# దుబ్బాక పంచాయతీ రాజ్ ఏ.యి. వివాహానికి హాజరై ఆశీర్వదించిన సోలిపేట సతీష్ రెడ్డి



దుబ్బాక నియోజకవర్గం, జూన్ , 19,(నగర నిజం): దుబ్బాక పంచాయత్ రాజ్ ఏ.యి.రిజ్వాన్ వివాహానికి సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో హాజరై నవ వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి మరియు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు దుబ్బాక నియోజకవర్గ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# గజ్వేల్ లో చోళ గోల్డ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రారంభం





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్ ,19,(నగర నిజం):గజ్వేల్ పట్టణంలోని గురువారం చోళ గోల్డ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభించిన జోనల్ హెడ్ సరేష్ , రీజనల్ మురళీధర్, టేక్ ఎవర్ హెడ్ రోజా, గజ్వేల్ బ్రాంచ్ మేనేజర్ భార్గవ్ రెడ్డి,లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ లో వినియోగదారులకు అందుబాటులో చోళ గోల్డ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభించడం జరిగిందని, అతి తక్కువ వడ్డీకి గోల్డ్ లోన్ ఇవ్వడం జరుగుతుందని,గజ్వేల్ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.చోళ గోల్డ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని యాజమాన్యానికి అభినందనలు తెలిపిన,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, తాజా మాజీ కౌన్సిలర్ సహనాజ్ సమీర్. ఈ కార్యక్రమంలో భార్గవ రెడ్డి,శివకుమార్,నాగరాజు, డి శివకుమార్, రమేష్, వినయ్ గౌడ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్న అనంతరెడ్డి ఆగడాలను అరికట్టండి

## - బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాలరాజ్ -

- **పలువురు బాధితులతో పాటు వివిధ పార్టీల నేతలతో కలిసి చిన్న గోల్కొండ లో బాలరాజ్ మీడియా సమావేశం**



రాజేంద్రనగర్, జూన్ 19(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చిన్న గోల్కొండ మాజీ సర్పంచ్ భర్త చిన్న అనంత రెడ్డి ఆగడాలపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండల్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాలరాజ్ అధికారులను డిమాండ్ చేశారు. బినామీల పేర్లతో పేద ప్రజల నుండి తక్కువ ధరకు భూములు అగ్రిమెంట్ చేసుకుని కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని బాలరాజ్ తో పాటు పలువురు స్థానిక నాయకులు ఆరోపించారు. గురువారం నాడు శంషాబాద్ మండలం లోని చిన్న గోల్కొండ లోని తన కార్యాలయంలో మాజీ గ్రామపంచాయతీ సభ్యులు బాబు, సురేష్ తో పాటు తూర్పాటి రాము, వెంకటేష్ ( పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు), నరసింహ (కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్), బుచ్చయ్య, ఎల్ యాదయ్య తో కలిసి బీజేపీ ఎస్సీ మోర్చా శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి బాలరాజ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బాలరాజ్.... చిన్న గోల్కొండ మాజీ సర్పంచ్ భర్త గుర్రం చిన్న అనంతరెడ్డి బినామీల పేర్లతో గ్రామానికి చెందిన పేద ప్రజల నుండి లావని భూములను తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని ఆరోపించారు. నామమాత్రంగా డబ్బులు చెల్లించడం ద్వారా కేవలం అగ్రిమెంట్లు చేసుకొని పూర్తి డబ్బులు చెల్లించకుండా బాధితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాలరాజ్ ఆరోపించారు. శంషాబాద్ పరిధిలోని సయ్యద్ గూడ మాదిగ గుట్ట శివారు ప్రాంతాల్లో దాదాపు 200కు పైగా లావని, అసైన్డ్ భూములను అగ్రిమెంట్ చేసుకొని వేరే వ్యక్తులకు విక్రయిస్తున్నారని విమర్శించారు. భూముల క్రయవిక్రయాలకు సంబంధించి అనంతరెడ్డి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, అయితే ఆయన పలుకుబడి కారణంగా చాలామంది బాధితులు ఎదిరించే సాహసం చేయడం లేదన్నారు. మరోవైపు తన భార్య సర్పంచ్ గా ఉన్న సమయంలో కేవలం తన అనయాయులకు మాత్రమే అనంతరెడ్డి ఇళ్ల స్థలాలు కట్టబెట్టారని బాలరాజ్ విమర్శించారు.అదేవిధంగా గ్రామంలోని చెన్నకేశవ ఆలయం వద్ద నిర్మించిన పలు వ్యాపార సముదాయాలను (షట్టర్లను) తన అనుచరులకు కట్టబెట్టారని ఆరోపించారు. పలు వివాదాలకు సంబంధించి ఇప్పటికే అనంతరెడ్డి పై పోలీసులు పలు సందర్భాల్లో కేసులు నమోదు చేశారని బాలరాజు చెప్పారు.ఈ నేపథ్యంలో చిన్న అనంతరెడ్డి ఆగడాలను అరికట్టాలని బాలరాజ్ తో పాటు గ్రామపంచాయతీ మాజీ సభ్యులు బాబు, సురేష్, నరసింహ, వెంకటేష్, ఎల్ యాదయ్య, బుచ్చయ్య అధికారులను కోరుతున్నారు.



# అసత్య ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తప్పవు

## - చిన్న అనంతరెడ్డి-

- **రాజకీయాల్లో రాణించలేక నాపై బురద చల్లుతున్నారని మండిపడ్డ అనంతరెడ్డి**
- **గజం భూమి కూడా తాను కొనుగోలు చేయ లేదని స్పష్టీకరణ**



రాజేంద్రనగర్, జూన్ 19(నగరనిజం ప్రతినిధి):రాజకీయంగా తన ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు కావాలని తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని చిన్న గోల్కొండ మాజీ సర్పంచ్ భర్త చిన్న అనంతరెడ్డి ధ్వజమెత్తారు. చిన్న గోల్కొండ లో బినామీల పేరుతో తాను భూములు కొనుగోలు చేసినట్లుగా స్థానిక నాయకులు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. మరోవైపు తనపై అసత్య ఆరోపణలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని అనంతరెడ్డి హెచ్చరించారు. చిన్న గోల్కొండ గ్రామంలో బినామీల పేరుతో తాను భూములు ఎక్కడ కొనుగోలు చేశానో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. తాను ఎవరి వద్ద కూడా గజం భూమిని అగ్రిమెంట్ చేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు తన పై అసత్య ఆరోపణలు చేసిన వారిలో చాలామంది ఇప్పటికే వేరే వ్యక్తులకు తమ భూములను అమ్మేసుకున్నారని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలు ఉన్నాయని ఆయన ప్రకటించారు. త్వరలోనే పూర్తి ఆధారాలను బయట పెట్టడం ద్వారా వారి నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తామన్నారు. ఇప్పటికే తమభూములను వేరే వ్యక్తులకు అమ్ముకున్నప్పుడు మళ్లీ ఏ విధంగా మరోసారి అగ్రిమెంట్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. తన పై అసత్య ఆరోపణలు చేస్తున్న కొందరు గతంలో ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని, ఓటమిని జీర్ణించుకోలేక ఇలా తనపై బురద చల్లుతున్నారని అనంతరెడ్డి ఆరోపించారు. అసత్య ఆరోపణలు చేస్తూ తన పరువుకు భంగం కలిగిస్తున్న వారిపై న్యాయ పరంగా చర్యలు తీసుకుంటామని అనంతరెడ్డి హెచ్చరించారు.

# మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 19:::::వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని ప్రధాన రోడ్డు మార్గంలో ప్రమాదాలను నివారించడానికి జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాలతో.. డిఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో.. పట్టణంలోని జూనియర్ కాలేజీలు, పాఠశాలలు వద్ద మైనర్ డ్రైవింగ్ లను అరి కట్టేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.20 మందిపై వాహన యజమానులపై ఎంవి యాక్ట్ ప్రకారం..కేసులు నమోదు చేసి..కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# శంషాబాద్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- **కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు**
- **వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్**







రాజేంద్రనగర్, జూన్ 19(నగరనిజం ప్రతినిధి):కాంగ్రెస్ యువనేత, పార్లమెంటులో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ పట్టణ అధ్యక్షుడు పిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ పాల్గొన్నారు. ఈ మేరకు అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్... రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడాలన్నది కాంగ్రెస్ శ్రేణుల ఆశయమని ప్రకటించారు. దేశంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేయాలన్నది రాహుల్ గాంధీ సంకల్పమని నరేందర్ అభిప్రాయపడ్డారు. మరోవైపు రాహుల్ గాంధీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తా వద్ద బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ ఎస్.బి కరుణాకర్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మరియు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైలారం సులోచన, ప్రసన్న లింగం యాదవ్ (కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్), నజీరుద్దీన్, అశోక్, ఎం పరమేష్, శ్రీకాంత్ యాదవ్, బొబ్బిలి శేఖర్ ముదిరాజ్, గుంటి ప్రవీణ్, మాజీ ఎంపిటిసి గౌతమి అశోక్,సురేందర్, రవి నాయక్, లింగం గౌడ్, ఇమ్రాన్, మనోహర్ యాదవ్, మహేందర్ ముదిరాజ్, చందు యాదవ్, లింగమయ్య, బొబ్బిలి ఉమామహేశ్వర్ ముదిరాజ్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అక్రమ్ ఖాన్, శ్రీధర్, సంజు, గణేష్, మనీ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండల బిజెపి కార్యదర్శిగా కాగుల విష్ణు యాదవ్ నియామకం



- **సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బీసీ కమిషన్ సభ్యులు తల్లజూ ఆచారి**

రంగారెడ్డి జిల్లా: నగర నిజం జూన్ 19 మాడ్గుల మండల బిజెపి కార్యదర్శిగా కాగుల విష్ణు యాదవ్ నియమిస్తూ భారతియ జనతా పార్టీ నియామక పత్రాన్ని విడుదల చేసింది ఈ సందర్భంగా విష్ణు యాదవ్ మాట్లాడుతూ, నా నియామకానికి సహకరించిన కల్వకుర్తి ముద్దు బిడ్డ ,మాజీ బిసి కమిషన్ సభ్యులు తల్లజూ ఆచారి కి ధన్యవాదాలు తెలిపారు అదే విధంగా మండల కార్యదర్శి గా నియమితులైన, విష్ణు యాదవ్ కు మాజీ బిసి కమిషన్ సభ్యులు తల్లోజూ ఆచారి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# జూన్ 2 నుండి సెప్టెంబర్ 10వరకు 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య , వివిధ అభివృద్ధి ప్రణాళికాలు .



మెదక్ బ్యూరో /తూప్రాన్: తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయం యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపల్ ప్రాంతాలను నివాసయోగ్యమైన, స్థిరమైన,పర్యావరణ, అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేయడం కొరకు పట్టణంలో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించే మంచి ఉద్దేశంతో, ఒక్క అడుగు మార్పు కొరకు అనే నినాదంతో, జూన్ 2వ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య , వివిధ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, ఈరోజు తూప్రాన్ పరిధిలోని 9వ వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహణ కల్పించడం జరిగింది. వర్ష కాలం దృశ్య అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పడం జరిగింది.మరియు మురికికాలువలు శుభ్రపరచడం జరిగింది.ముఖ్య కూడలిలో బ్లీచింగ్ వేయడం జరిగింది. మరియు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికల యొక్క ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించడం జరిగింది. వాటర్ లో క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం జరిగింది, పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ సర్వే, మరియు ఆన్లైన్ చేయడం జరిగింది. ట్రేడ్ లైసెన్స్ వెరిఫికేషన్ మొదలగు కార్యక్రమాలు మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మేనేజర్ రఘువరన్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మధు శానిటేషన్ ఇంచార్జ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# డా. ఎర్రం మమత నాగేంద్రంను అభినందించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ





వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 19 వనపర్తి జిల్లా పాన్ గల్ మండలంలోని జమ్మాపూర్ గ్రామానికి చెందిన కీ.శే. ఎర్రం పుల్లమ్మ – శేషయ్య కోడలు సిహెచ్ మమత ఉస్మానియా యూనివర్శిటీలో పి హెచ్ డి పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్శిటీ బిజినెస్ మేనేజిమెంట్ విభాగంలో "కోవిడ్ మహమ్మారికి ముందు మరియు తరువాత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగుల నిలుపుదల వ్యూహాలపై తులనాత్మక అధ్యయనం" అనే పరిశోధన అంశంపై ప్రొఫెసర్ వి. శేఖర్ పర్యవేక్షణలో ఎర్రం మమత పిహెచ్డి పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం ఎర్రం మమతకు పి హెచ్ డి పట్టా ప్రకటించారు. ఈ సందర్భంగా ఇటీవల పద్మశ్రీ పొందిన మందకృష్ణ మాదిగ ని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.... మహిళలు విద్యలో రాణిస్తే దేశం ముదుకెళుతుందని, ఎన్ని కష్టాలు వచ్చినా ఉన్నత విద్య అభ్యసించాలని, ప్రత్యేకంగా మహిళలు ఆత్మగౌరంగా బతకాలంటే విద్యఒక్కటే మార్గమనితెలిపారు. ప్రతి కుటుంబం ఆడపిల్లల చదువుకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# హైదరాబాద్ - తిరుపతి స్పైస్ జెట్ విమానానికి తప్పిన ముప్పు

- **టేకాఫ్ తర్వాత 10 నిమిషాలు గాల్లో చక్కర్లు కొట్టి తిరిగి శంషాబాద్ విమానాశ్రయంలో సేఫ్ గా ల్యాండ్ అయిన విమానం**
- **ఊపిరి పీల్చుకున్న 80 మంది ప్రయాణికులు**




రాజేంద్రనగర్, జూన్ 19(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ విమానాశ్రయంలో హైదరాబాద్ - తిరుపతి స్పైస్ జెట్ విమానానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. శంషాబాద్ విమానాశ్రయం నుండి తిరుపతికి బయలుదేరిన స్పైస్ జెట్ విమానం లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో శంషాబాద్ విమానాశ్రయం నుండి టేకాఫ్ తీసుకున్న స్పైస్ జెట్ విమానం పది నిమిషాల పాటు గాల్లో చక్కర్లు కొట్టి తిరిగి శంషాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. కలకలం రేపిన ఈ ఘటన గురువారంనాడు శంషాబాద్ విమానాశ్రయం లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే...80 మంది ప్రయాణికులతో స్పైస్ జెట్ విమానం గురువారం ఉదయం 6 –10 కి హైదరాబాద్ నుండి తిరుపతికి బయలుదేరింది. అయితే 10 నిమిషాల దూరం ప్రయాణించాక విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలెట్... వెంటనే శంషాబాద్ ఏటీసీ అధికారులకు సమాచారం అందించారు. ఏటిసి అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పైలెట్... విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయానికి మళ్లించి సేఫ్ గా ల్యాండింగ్ చేశాడు. దీంతో విమానంలో ప్రయాణిస్తున్న 80 మంది ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.ఇటీవల గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ఘోర ప్రమాదానికి గురైన నేపథ్యంలో విమాన ప్రయాణం అంటేనే ప్రయాణికులు హడలిపోతున్నారు. విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది అంటే చాలు గుండెలు బాదుకుంటున్నారు. ఈ క్రమంలో గురువారం నాడు హైదరాబాద్ నుండి తిరుపతి బయలుదేరిన స్పైస్ జెట్ విమానానికి త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ఇండ్ల మధ్యలో ఉన్న కంప చెట్లను తొలగించాలి



- **యువ నాయకులు గౌనికాడి యాదయ్య**

వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 19వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట లో ట్రాన్స్ఫార్మర్ల దగ్గర బుధవారం నాడు సందర్శించి ఇండ్ల మధ్యలో విపరీతంగా కంపతారు చెట్లు, కలుపు మొక్కలు పెరిగాయని సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య అన్నారు.పీర్లగుట్ట పంచముఖి అంజనద్రి గుడి దగ్గర గల ట్రాన్స్ఫార్మర్ దగ్గర మొలిసిన కంప చెట్లను, కలుపు మొక్కలను అలాగే పోలీస్ క్వార్టర్స్ కి వెళ్లే దారిలో ఉన్న ట్రాన్స్ఫారం దగ్గర కంపచెట్లు విపరీతంగా పెరిగాయని వాటిని అధికారులు సంబంధిత సిబ్బందితో తొలగించాలని కోరారు. కంప చెట్లు దట్టంగా పెరగడంతో రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదం జరిగే పరిస్థితి ఉందన్నారు. అలాగే వర్షాకాలం ప్రారంభం అవుతుంది కాబట్టి ఇ మాలాగుట్ట ప్రాంతంలో ఇళ్ల మధ్యలో దట్టంగా మొలచిన కంపచెట్లలో వర్షపు నీరు చేరి నీటి కుంటలాగా తయారవుతుంది కాబట్టి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కంపతారు చెట్లను తొలగించి మురికి కాలువలు లేక మురికి నీరు ఇళ్ల మధ్యలోనే నిలిచిపోతున్నాయి కావున అధికారులు ఈ మురికి నీరు ముందుకు పారుతూ వెళ్లే విధంగా చేయాలని కోరిన సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య

# పోలీస్ కార్యాలయంలో సైబర్ క్రైమ్ కు సంబంధించిన అవగాహన వాల్ పోస్టర్ ను జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు ఐపీఎస్ ఆవిష్కరణ.



మెదక్ బ్యూరో /నగర నిజం. 19.06.2025దేశ వ్యాప్తంగా జరుగుతున్న సైబర్ నేరాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ పోస్టర్ ను తయారు చేయించారు.జిల్లా ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు ముఖ్యమైన ప్రదేశాలలో ఈ వాల్ పోస్టర్ ను ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు.ఆశ అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలుతక్కువ సమయంలో ఎక్కువ లాభం అంటే అది మోసమని గ్రహించాలి.డబ్బులు పోయాక బాధ పడడం కంటే అవగాహనాతో వ్యవరించి జాగ్రత్త పడండి. ఉద్యోగం ఇచ్చేవాడు మనకు డబ్బులు ఇస్తాడు కానీ మనల్ని డబ్బులు ఎందుకు అడుగుతాడు అది గమనించి అప్రమతంగా ఉండాలన్నారు.జిల్లా ఎస్పీ . డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూఅపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మేము బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాం అని చేపి బ్యాంక్ అకౌంట్ వివరాలు అడుగితే చెప్పకూడదు. ఎందుకంటే బ్యాంక్ అధికారులు ఎప్పుడు మీ సమాచారాన్ని కాల్ చేసి అడగరు. అనుమానం వస్తే బ్యాంకు వెళ్ళండి.తెలియని నెంబరు నుండి మీ యొక్క ఆయనవని మీ యొక్క మొబైల్ నెంబర్ కి ద్వారా అప్డేట్ లింక్స్ లేదా ద్వారా ఫైల్స్ పంపిస్తారు. అప్పుడు అవి ఓపెన్ చేసి మన బ్యాంక్ డీటెయిల్స్ చేస్తే మన అకౌంట్ కాళి అవుతుంది. బ్యాంక్ అధికారులు మీ డీటెయిల్స్ అప్డై చేసుకోమని లింక్స్ కానీ ఫైల్స్ కానీ పంపించరు.సైబర్ నేరగాళ్లు మీ దగ్గరి స్నేహితులు, బంధువులు, సహుద్యోగులు వారి ఫోటోలను ఫేస్బుక్ లేదా ఇన్ స్టాగ్రామ్ డిపి గా వాడి ఫోన్ చేసి డబ్బులు అవసరమని తొందర పెడతారు.డబ్బులు పంపేముందు ఫోన్ చేసి ధృవీకరించండి. పార్ట్ టైమ్ జాబ్ పేరుతో మోసగాళు సోషల్ మీడియాలో నకిలీ ఉద్యోగ అవకాశాలను చూపించి డబ్బును, వ్యక్తిగత సమాచారమును దోచుకుంటారు. అర్హతలు లేదా ఇంటర్వ్యూలు అవసరం లేని ఉద్యోగ ఆఫర్లను గుడ్డిగా నమ్మకూడదు.సైబర్ నేరగాళ్లు నకిలీ ట్రేడింగ్ వెబ్ సైట్ లేదా యాప్ సృష్టించి మన పెట్టుబడికి ఎక్కువ లాభాలు చూపించి మోసం చేస్తారు. అటువంటివి నమ్మి మోసపోరాదు.

సైబర్ నేరగాళ్లు ఫేక్ కస్టమర్ కేర్ నంబర్లను గూగుల్లో పోస్ట్ చేస్తారు, బాధితులు ఆ నంబర్లకు కాల్ చేస్తే వారు అడగడం. స్క్రీన్ షేరింగ్ అడగడం, లేదా వాట్సాప్ కి లింక్ పంపడం ద్వారా డబ్బులు దోచుకుంటారు.కస్టమర్ కేర్ నెంబర్ ల కోసం సంబంధిత వెబ్ సైట్లో మాత్రమే వెతకండి, గూగుల్ లో వెతకరాదు.సైబర్ నేరగాళ్లు నకిలి ఆన్ లైన్ షాపింగ్ వెబ్ సైట్ సృష్టించి, ఆఫర్లు ను చూపించి మీరు కొనే విధంగా చేసి వస్తువు పంపించకుండా లేదావేరే వస్తువును పంపించి మిమ్మల్ని మోసం చేస్తారు. ఆన్ లైన్ షాపింగ్ చేసేటప్పుడు నమ్మదగిన వెబ్ సైట్లోనే చేయాలి.సైబర్ నేరగాళ్లు మరియు ఇతర వస్తువులను తక్కువ ధరకు అమ్ముతానుని సోషల్ మీడియా ద్వారా ప్రకటనలు ఇచ్చి వస్తువును మీకు చూపించకుండా ముందుగా డబ్బులు వసూలు చేసి మిమ్మల్ని మోసం చేస్తారు. వస్తువును భౌతికంగా చూడకముందే డబ్బులు ఇవ్వరాదు.. సైబర్ నేరగాళ్లు పోలీసులు లాగా వీడియో కాల్ లో మారువేషం వేసి మీరు కేసులో ఇన్వాల్వ్ అయ్యారని భయానికి గురిచేసి మీ దగ్గర డబ్బులు వసూలు చేస్తారు.మీరు గమనించాల్సింది ఏందంటే పోలీసులు వీడియో కాల్స్ ద్వారా విచారణ ఎప్పుడు చేయరు. ద్వారా లోన్ తీసుకోకూడదు. ఎందుకంటే లోనే కట్టిన కూడ (రీపేమెంట్) చేసిన తర్వాత కూడా మీ ఫోటోలను మార్ఫింగ్ చేసి మిమ్మల్ని వేధిస్తారు. లోన్ కోసం బ్యాంకును సంప్రదించండి.సైబర్ నేరగాళ్లు కాల్ చేసి లేక సోషల్ మీడియా ప్రకటనల ద్వారా మీకు లోన్ ఇస్తామని నమ్మించి ఆ లోన్ ఇవ్వడానికి ముందే వివిధ చార్జెస్ కింద మీ దగ్గర డబ్బులు వసూలు చేస్తారు. గుర్తు తెలియని వ్యక్తులు లోన్ ఇస్తామని చెప్తే నమ్మకండి మరియు లోన్ కోసం బ్యాంకును సంప్రదించండి.సైబర్ నేరగాళ్లు ఫోన్ పే, గూగుల్ పి. లేదా ఇతర యాప్ లు ద్వారా చెల్లింపులు చేసి, తర్వాత "పొరపాటుగా పంపించాం" అని చెప్పి ఆ డబ్బులు తిరిగి పంపించాలని కోరుతారు. అది చాలా సార్లు మోసానికి దారితీస్తుంది. సోషల్ మీడియా అకౌంట్స్ లలో ఫోటోలు ప్రైవేట్ గా ఉంచాలి లేనియెడల ఆ ఫోటోలు మార్ఫింగ్ చేసి మిమ్మల్ని వేధిస్తారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మరియు సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ మరియు మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ గారు మరియు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

- **తాండూర్ ఎంఈఓ వెంకటయ్య గౌడ్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 19:::::ప్రైవేట్ పాఠశాలలుకచ్చితమైన నిబంధనలు పాటించాలని వికారాబాద్ జిల్లా తాండూర్ ఎంఈఓ వెంకటయ్య గౌడ్ అన్నారు.గురువారం వికారాబాద్జిల్లా తాండూరు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, ప్రిన్సిపాల్స్ తోసమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి ఫీజులు ఉండాలని.. పాఠశాలలో పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకూడదని అన్నారు. స్కూల్ బస్సులు తప్పనిసరిగా భద్రత నియమాలు పాటించాలన్నారు.పాఠశాలలో తప్పనిసరిగా అగ్నిమాపక భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాలలో సేఫ్టీ నోటీస్ బోర్డు ఉండాలని తెలిపారు. ఫీజుల విషయంలో విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి చేయరాదన్నారు. అనుమతి లేని పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంఈఓ హెచ్చరించారు.ఈ సమావేశంలో తాండూర్ పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# నూతనంగా మాడుగుల మండల బిజెపి కార్యదర్శిగా కాగుల విష్ణు యాదవ్ నియామకం

- **ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు**



రంగారెడ్డి జిల్లా: నగర నిజం జూన్ 19 నాగర్ కర్నూల్ పార్లమెంట్, రంగారెడ్డి జిల్లా, మాడుగుల మండలం, బిజెపి నూతన కార్యవర్గ సభ్యులు మొదటగా ఆమనగల్ మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో బిజెపి సీనియర్ నేత, మాజీ జాతీయ బీసీ కమీషన్ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.మాడుగుల మండల బిజెపి కార్యవర్గ సభ్యులను ఆశీర్వదించి, శాలువ లతో సత్కరించి,మండలంలో భారతీయ జనతా పార్టీనీ బలోపేతం చేయాలనీ కార్యవర్గ సభ్యులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నల్ల కాసుల పెద్దయ్య యాదవ్ ,రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి దండు శ్రీను , కల్వకుర్తి నియోజక వర్గం బిజెపి కో కన్వీనర్ గోరేటి నరసింహ ,ఉపాధ్యక్షులు సిరగొని జంగయ్య, కడారి జంగయ్య యాదవ్, ఈర్లపల్లి మధు,మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు మెట్టు శ్రీనివాస్, పేర్ల హరీష్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి పి రఘుపతి గౌడ్, సీనియర్ నాయకుడు రవి నాయక్, కోశాధికారి ఉడుతల రమేష్,కార్యదర్శులు దోనాదుల శ్రీనివాస్ , కాగుల విష్ణు గార్లు పాల్గొన్నారు.

# తాండూర్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 19:::::కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఏఎంసి చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హబీబ్ లాల, కాళికాదేవి ఆలయచైర్మన్ బస్వరాజ్, సర్దార్ ఖాన్, చనిమిల్ల మల్లికార్జున్, కోర్వార్ నగేష్, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్,లింగాధల్లి రవి కుమార్, నీరటీ రామలింగం, రిజ్వానా, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపల్లి వద్ద చెక్కల శ్రీనివాస్ అనే కార్మికుడి అదృశ్యం

- పశువులను మేపడానికి బయటకు వెళ్లి అదృశ్యమైన శ్రీనివాస్
- శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు
- మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు





రాజేంద్రనగర్, జూన్ 19(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ వద్ద ఓ డైరీ ఫామ్ లో పనిచేస్తున్న కార్మికుడు కనిపించకుండా అదృశ్యమయ్యాడు. దీంతో అతను కుటుంబ సభ్యులు శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా కొందుర్గు ప్రాంతానికి చెందిన చెక్కల శ్రీనివాస్ (31) అనే వ్యక్తి గత కొంతకాలం క్రితం బ్రతుకుతెరువు కోసం శంషాబాద్ మండలంలోని నర్కూడ ప్రాంతానికి వలస వచ్చాడు. ఈ మేరకు అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయం పక్కనగల ఓ డైరీ ఫామ్ లో కూలిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గత మూడు నెలల క్రితం తన సోదరుడు చెక్కల రవి వివాహం కోసం స్వగ్రామమైన కొందుర్గు మండలం లోని చెక్కలోని గూడెం గ్రామానికి వెళ్లాడు. ఈ మేరకు పది రోజుల అనంతరం పెళ్లి వేడుకలు ముగించుకొని తిరిగి అమ్మపల్లి ఆలయం వద్ద గల డైరీ ఫాం కు చేరుకున్నాడు. అయితే జూన్ 17వ తేదీ నాడు ఉదయం ఎనిమిది గంటలకు పశువులను మేపడానికి బయటకు వెళ్ళాడు. అయితే పశువులను మేపడానికి బయటకు వెళ్లిన శ్రీనివాస్ ఈరోజు వరకు తిరిగి డైరీ ఫామ్ కు చేరుకోలేదు. దీంతో ఫామ్ హౌస్ నిర్వాహకులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో అమ్మపల్లి వద్ద డైరీ ఫార్మ్ వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు శ్రీనివాస్ జాడ కోసం ఎంత వెతికిన ఫలితం లభించలేదు. ఈ నేపథ్యంలో గురువారం నాడు ఈ విషయంపై శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో శ్రీనివాస్ సోదరుడు రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. శ్రీనివాస్ అదృశ్యమైన సమయంలో ఒంటిపై బ్లూ కలర్ షర్టు, ప్యాంటు తో పాటు బ్లాక్ కలర్ స్వెటర్ ధరించి ఉన్నాడని ఆయన తెలిపారు. ఎవరికైనా శ్రీనివాస్ గూర్చి సమాచారం తెలిస్తే వెంటనే శంషాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు.

## కొత్తకోట పెద్దమందడి మండలాల్లో పర్యటించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు -ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీలో పాల్గొన్న

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 19 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) గురువారం నాడు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణం ప్రారంభించాలనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. కొత్తకోట మండలంలోని వడ్డే వాట గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్ అనంతరం అదే గ్రామంలో ఇందిరమ్మ ఇళు మంజూరు అయిన లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు. కంసలి పార్వతమ్మ భర్త కంసాలి సొంతన్న ఇంటిని సందర్శించిన కలెక్టర్ ఇల్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం ఇంకా ఎందుకు ప్రారంభించలేదని అడిగి తెలుసుకోవడం జరిగింది ప్రస్తుతం ఆషాఢ మాసం నడుస్తుంది రోజులు బాగాలేవు అందువల్ల ప్రారంభించలేదని పార్వతమ్మ సమాధానం ఇచ్చింది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని, త్వరగా ప్రారంభిస్తే బేస్మెంట్ పూర్తి కాగానే అందరితో పాటు మొదటి విడత లక్ష రూపాయలు ఖాతాలో జమ అవుతాయన్నారు. నిర్మాణం అయ్యే నాటికి విడతల వారిగా డబ్బులు ఖాతాలో జమ అయిపోతాయన్నారు. ఆషాఢం అని రోజులు బాగా లేవని మూఢ నమ్మకాలతో కాలాయపన చేయవద్దని, గడువు లోపల ఇంటి నిర్మాణం ప్రారంభించకుంటే మంజూరు అయిన ఇళ్లు సైతం రద్దు అవుతాయని తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని మూఢ నమ్మకాలతో కాలరాసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మొత్తం 23 ఇళ్ళు మంజూరు కాగా మూఢ నమ్మకాలతో చాలా మంది నిర్మాణం ప్రారంభించ లేదు. గ్రామంలో మిగిలిన వారి ఇంటిని కూడా కలెక్టర్ స్వయంగా వెళ్లి త్వరగా ముగ్గులు పోసి నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. అనంతరం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసారు. డి. పద్మమ్మ భర్త నాగేష్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గురువారం ముగ్గు పోసి భూమి పూజ పెట్టుకున్నారు. కలెక్టర్, తహసీల్దార్ స్వయంగా వెళ్లి భూమి పూజ చేసి పంచాయతీ సెక్రెటరీ ద్వారా జియో ట్యాగింగ్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయించారు. వెల్టూరు గ్రామ పంచాయతీ భవనంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులతో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడుతూ వెల్టూరు గ్రామానికి 34 ఇళ్ళు మంజూరు అయ్యాయని లబ్ధిదారులు అందరూ త్వరగా ముగ్గులు పోసుకొని నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందిన ప్రతి అమ్మాయిని కళాశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలి పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందిన ప్రతి అమ్మాయిని కళాశాలల్లో చేర్పించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి ఎంతమంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించారు వారు ఇప్పుడు ఏంచేస్తున్నారు అనే వివరాలు తెలుసుకున్నారు. 5 మంది అమ్మాయిలు కె.జి.బి.వి లలో చేరారని, ఇంకా 6 మంది అమ్మాయిలు ఉన్నారు ఉన్నారని ప్రధానోపాధ్యాయుడు చెప్పారు. అమ్మాయిలను కళాశాలలకు పంపకుండా బాల్య వివాహాలు చేసే ప్రమాదాలు ఉంటాయని, అందువల్ల ఖచ్చితంగా కళాశాలల్లో చేరే విధంగా ప్రధానోపాధ్యాయులు, పంచాయతి కార్యదర్శి బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్లో ఫీజు దోపిడిని అరికట్టాలి

- సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ జాగృతి బి ఆర్ ఎస్ వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్.



కల్వకుర్తి:నగర నిజం జూన్ 19 రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లో ప్రవేట్ స్కూల్లో వ్యాపారగా మార్చుకొని దోపిడికి పాల్పడుతున్న కార్పొరేట్ విద్యతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాల- సామర్థ్యాలు లేని బస్సులను సీజ్ చేసి విద్యార్థుల జీవితాలను ప్రాణాలను కాపాడాలి. విద్యను వ్యాపారంగా చేసి పాఠశాలల్లోనే పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలు తనిఖీలు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి- తెలంగాణ రాష్ట్రంలో నేటికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గు చేటు.కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్య పేరుతో పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మలచుకొని అధిక ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలోనే పుస్తకాలను ,యూనిఫామ్ లను అమ్ముతూ డబ్బులను దండిగా సంపాదిస్తున్న ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడైనా కళ్ళు తెరిచి ప్రతి పాఠశాలను తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు పాటించే విధంగా తరగతి గదుల వసతులు సరిగా లేని పాఠశాలలను రద్దు చేయాలని గణేష్ అన్నారు.విద్యను బోధించే ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్హతను చూడాలి, పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి, సామర్థ్యం లేని బస్సులను నడుపుతున్న ప్రైవేటు బస్సులను సీజ్ చేసి ఆ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని గణేష్ డిమాండ్ చేశారు.విద్యారంగం పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ సర్కార్ కి చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించాలి.అదేవిధంగా బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలి నేడు ఒక్కొక్క కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ కోట్ల రూపాయలు పెండింగ్ పడడంతో విద్యా వ్యవస్థ నాశనం అయిందని.అక్కడ ఉన్నటువంటి అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి కళాశాలలో దిగజారాయని ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేసి విద్యావ్యవస్థను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గణేష్ కోరారు. గురుకుల సామర్థ్యాలు పెంచి, మంచి నాణ్యమైన భోజనాన్ని వసతులను కల్పించాలని, గురుకులల్లో చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో మనోధైర్యాన్ని నింపాలని దారమోని గణేష్ డిమాండ్ చేశార. వృత్తి విద్య పేరుతో నైపుణ్యాన్ని నింపుతామని శంకుస్థాపన చేసి ఇప్పటికీ మొదలు కాకపోవడం ఏంటని దారమోని గణేష్ ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని వెంటనే పాఠశాలలు తనిఖీలు నిర్వహించాలని లేకుంటే తెలంగాణ జాగృతి, బి ఆర్ ఎస్ వి పక్షాన విద్యారంగం పైన దీక్షలు చేపడతామని దారమోని గణేష్ ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ గౌడ్, పెరుమాళ్ళ కృష్ణ , పరశురాములు, సైదులు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి ఉంటూ పోలీస్ అంటే నమ్మకం పెరిగేలా సమర్థవంతమైన సేవలు అందించాలి

- వనపర్తి రూరల్ పోలీస్టేషన్ లను ఆకస్మికగా తనిఖీ చేపట్టిన
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి జిల్లా: నగర నిజం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వనపర్తి రూరల్ గురువారం నాడు పోలీస్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 దయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా,షీ టీమ్స్,ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఫంక్షనల్ వర్టికల్స్, 5%o% అమలు, , హెచ్ ఆర్ ఎం ఎస్ జనరల్ డైరీ రికార్డులు. రిసెప్షన్ , పిటిషన్ విచారణలకు సంబంధించి పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్ వనపర్తి రూరల్ ఎస్సై, జేలెందర్ రెడ్డి, వనపర్తి రూరల్ 2వ ఎస్సై, బాలయ్య, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

## అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలి

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు బీఆర్ఎస్ నేతల వినతి



ఇబ్రహీంపట్నం, జూన్ 19 ( నగరనిజం ) : రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అర్హులైన రైతులందరికీ రైతుభరోసా అందించాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్రావును బిఆర్ఎస్ నేతలు తమ యొక్క నివాసంలో కలిసి రైతుభరోసా అంశంపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులకు తావులేకుండా రైతులందరికీ రైతుభరోసా అందించాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్టు, హయత్నగర్, ఇబ్రహీంపట్నం, బాలాపూర్, మహేశ్వరం, శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట్, శేరిలింగంపల్లి మండలాలకు రైతుభరోసా నిధులు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. ఈ తొమ్మిది మండలాలకు చెందిన 36,220 మంది రైతులు 38,184 ఎకరాల్లో ఈ వర్షాకాలం పంటలు సాగుచేస్తుండగా ఎకరాకు రూ.6వేలు చొప్పున రూ.22.91 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు రైతులకు పంట పెట్టుబడి సాయం అందించాల్సి ఉందన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఒక్క పైసా మంజూరు చేయకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ. 15వేల పంటసాయం ఇస్తామని వాగ్ధానం చేసి నేడు రూ. 12 వేలకు కుదించిందని వారు విమర్శించారు. చివరకు ఆ 12వేల రూపాయలకు సైతం మోక్షం లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి రైతుకు పంట పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, బూడిద రాంరెడ్డి, కృపేష్, కర్నాటి రమేశ్ గౌడ్, బుగ్గరాములు, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, జెర్కోని రాజు, నిట్టు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ సహకార సంఘాన్ని సందర్శించిన కార్యదర్శులు



ఇబ్రహీంపట్నం, జూన్ 19 ( నగరనిజం ) : సహకార విద్య, శిక్షణ, ఇంటిగ్రేటెడ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని పీఏసీఎస్ సెక్రటరీల బృందం గురువారం తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సంఘం చేపడుతున్న అభివృద్ధి పనులు, రైతులకు, సంఘం సభ్యులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. బీఎన్ రెడ్డి నగర్లోని బ్రాంచి, కొహెడలోని గోదాములను పరిశీలించారు. కార్యక్రమంలో సీటీఐ ఫ్యాకల్టి జి.ఈశ్వర్ రావు, సీఈఓ వై.రాందాసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత విద్యతో అభివృద్ధి చెందాలి.

- ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ కుమార్ గౌడ్.



మొయినాబాద్, జూన్ 19(నగర నిజం):ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ నాణ్యమైన విద్యను అభ్యసించాలని అజిత్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు గురువారము మండల మున్సిపల్ పరిధిలోని ఆయా పాఠశాలల్లో కేఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు కేఎంఆర్ ఫౌండేషన్ వారిని అభినందిస్తూ సన్మానించారు అనంతరం అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నాణ్యమైన విద్యుత్ తో పాటు ఉన్నత విద్య అభ్యసించేందుకు కృషి చేసుకోవాలని తెలిపారు ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉన్నప్పటికీని పిల్లల తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు చేదోడు వాదోడుగా ఉన్నప్పుడే విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి ఆలోచన ముందుకెళ్తారని తెలిపారు విద్యార్థులను కేవలం పాఠశాలలకు పంపిస్తున్నామని ఊహించుకొని ఉండకుండా ప్రతిరోజు వారి నడవడికలను తెలుసుకొని మంచి పిల్లల భవిష్యత్తుకు కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కె ఎం ఆర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ సంతోష్ కుమార్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి రామచంద్రయ్య మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అర్హులైన రైతులకు రైతు భరోసా ఇవ్వాల్సిందే..

- ఇబ్రహీంపట్నం రైతులు ఎం పాపం చేశారు ?
- రైతు భరోసా ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం
- బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు పోరెడ్డి నరసింహ రెడ్డి
- ఇబ్రహీంపట్నంలో రైతు భరోసాపై బీజేపీ నాయకుల రాస్తారోకో
- బీజేపీ నాయకుల అరెస్టు.. పోలీస్ స్టేషన్ కు తరలింపు



ఇబ్రహీంపట్నం, జూన్ 19 ( నగరనిజం ) : అర్హులైన రైతులకు రైతు భరోసా ఇవ్వాల్సిందేనని బీజేపీ రాష్ట్ర నాయకులు పోరెడ్డి నరసింహ రెడ్డి డిమాండ్ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకొని ఉందని రైతు భరోసా ఆపడం సరైంది కాదన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సాగర్ రహదారిపై రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పోరెడ్డి నరసింహ రెడ్డి, మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. వాటిని అమలు చేయడంలో మాత్రం ప్రభుత్వం విఫలం చెందిందని దుయ్యబట్టారు. అందులో భాగంగానే రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేయటం కోసం వ్యవసాయ పెట్టుబడికి సాయం కింద ఎకరాకు రూ.6 వేల రూపాయిలు చొప్పున రైతులకు అందిస్తామని చెప్పిందన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఏ ఒక్క రైతుకు కూడా పెట్టుబడి సాయం అందలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుకు అనుకుని ఉన్నందున ఈ మండలంలోని రైతులకు మొండిచెయ్యి చూపడం బాధాకరమన్నారు. మరీ ఈ మండలంలో పంటలు పండించే వాళ్ళు రైతులు కాదా అని ప్రశ్నించారు. పెట్టుబడి సాయం కోసం రైతులు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎలాంటి వ్యత్యాసాలు చూడకుండా తక్షణమే అర్హులైన ప్రతి రైతుకు పెట్టుబడి సాయం నిధులు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని రైతులకు రైతు భరోసా నిధులు అందేలా చూడాలన్నారు. ఎన్నికల హామీలను కూడా వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నోముల దయానంద్ గౌడ్, ముత్యాల భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు అంజయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి, సీనియర్ నాయకులు నాయిని సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు శేఖర్ రెడ్డి, కంధాల బల్దేవ్ రెడ్డి, కొత్త రాంరెడ్డి, అర్జున్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

- గ్లోబల్ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్..
- మొయినాబాద్ లో విద్యార్థులతో ర్యాలీ..




మొయినాబాద్ , జూన్ 19(నగర నిజం):యోగా సంపూర్ణ ఆరోగ్యకరమైనదని ఆసనాలు అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని గ్లోబల్ ఫార్మసి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పేర్కొన్నారు ఈనెల 21వ తేదీని దినోత్సవం జరుపుకోవాలని అన్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్లోబల్ ఫార్మసీ కళాశాల విద్యార్థులతో అధ్యాపకులు యోగ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ ఆరోగ్యం తో పాటు సంపూర్ణ మానవ అభ్యున్నతిని యోగ ద్వారా సాధించుకోవచ్చునని సూచించారు ఇది ప్రజల్లో వ్యాప్తి చెందేలా అందరం లక్ష్యంగా ముందుకు ప్రజలలో అవగాహన కల్పి తీసుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ విద్యార్థులతో ర్యాలీలో యోగ పై ప్రతిజ్ఞ నిర్వహించారు కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ ప్రొఫెసర్ శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రేరణాత్మక నినాదాలతో యోగ ఒకే భూమి ఒకే ఆరోగ్యం అనే అంశంతో మానవులు ముందుకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు కళాశాల బృందం అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఫార్మసి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్వాల్ గూడ భూములకు పట్టాదారు వాసు బుక్కులు ఇవ్వండి

### రెవెన్యూ సదస్సులో ఎమ్మార్వో రవీందర్ దత్ కు అఖిలపక్షం నేతల విజ్ఞప్తి

### కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్న ఎమ్మార్వో రవీందర్ దత్





రాజేంద్రనగర్, జూన్ 19(నగరనిజం ప్రతినిధి):దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న కొత్వాల్ గూడ వ్యవసాయ భూములకు తక్షణమే పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని గ్రామానికి చెందిన అఖిలపక్ష నేతలు శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ కు విజ్ఞప్తి చేశారు. ఎనిమి ప్రాపర్టీ ముద్ర వేయడంతో వ్యవసాయ భూములను అవసరానికి అమ్ముకోలేక రైతులు అవస్థలు పడుతున్నారని, నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని వాడు అధికారుల ముందు వాపోయారు. రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారంనాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ గ్రామంలో రెవెన్యూ అధికారులు సదస్సు నిర్వహించారు. ఈ మేరకు భూ సమస్యలపై రైతుల నుండి అధికారులు విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా ఏకమైన గ్రామస్తులంతా వ్యవసాయ భూముల సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ మేరకు వివిధ పార్టీలకు చెందిన నేతలు శ్రీనివాస్ గౌడ్ (కాంగ్రెస్ పార్టీ), ప్రసన్న లింగం యాదవ్ (మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత), రాజిరెడ్డి (భారతీయ జనతా పార్టీ) తదితర స్థానిక నేతలు ఎమ్మార్వో రవీందర్ దత్ కు వినతి పత్రం అందజేశారు. కొత్వాల్ గూడ వ్యవసాయ భూములను ఎనిమీ ప్రాపర్టీ అంటూ రెవెన్యూ రికార్డుల్లో చేర్చడంతో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందని వారు అధికారుల ముందు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ప్రభుత్వం ఎనిమి ప్రాపర్టీ పేరుతో అడ్డంకులు సృష్టించడంతో గ్రామానికి చెందిన సామాన్య, మధ్యతరగతి రైతులు తమ ఇళ్లల్లో ఆడపిల్లల పెళ్లిళ్లు చేయడానికి, ఆర్థిక అవసరాల కోసం తమ వ్యవసాయ భూములను అమ్ముకోలేక సతమతమవుతున్నారని శ్రీనివాస్ గౌడ్, ప్రసన్న లింగం యాదవ్, రాజిరెడ్డి ఎమ్మార్వో రవీందర్ దత్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్య పరిష్కారం కోసం అధికారులు అనేక సందర్భాల్లో హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు నెరవేర లేదని వారు వాపోయారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే కొత్వాల్ గూడ వ్యవసాయ భూములకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని శ్రీనివాస్ గౌడ్, ప్రసన్న లింగం యాదవ్, రాజిరెడ్డి తదితర నేతలు ఎమ్మార్వో రవీందర్ దత్ కు రెవెన్యూ సదస్సులో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

### కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా - ఎమ్మార్వో రవీందర్ దత్

కొత్వాల్ గూడ వ్యవసాయ భూముల సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. రైతుల విజ్ఞప్తిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు.

# శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘన ప్రారంభం







నాగోల్ /నగరనిజం: నాగోల్ డివిజన్ పరిధి త్యాగరాయ నగర్ లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ విరుపాక్ష విద్యారణ్య స్వాముల వారి ఆధ్వర్యంలో కాలనీవాసుల సహకారంతో ఎంతో అంగరంగ వైభవంగా గురువారం నాడు ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల్లో భాగంగా మొదటిరోజు గురువారం నాడు గోపూజ, ఆలయ ప్రదక్షిణ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, గరుడ బలి, మధ్యాహ్నం ఆరగింపు మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం అంకురార్పణ, విష్ణు సహస్రనామ పారాయణం, రాత్రి రాజభోగం మంత్రపుష్పం స్వస్తి వచనం ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ గత 25 ఏళ్ల నుండి ఈ ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు ఇంతే ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే ఐదు రోజుల్లో భాగంగా శుక్రవారంనాడు రెండో రోజు హవన కార్యక్రమాలు ఉంటాయని ఉదయం సుప్రభాత సేవ, బాల భోగం, రాజభోగం, ఆరగింపు, మంగళ శాసనాలు, అన్నసంతర్పణ కార్యక్రమం, విష్ణు సహస్రనామ పారాయణం, నిత్య హెూమాలు, బలిహరణం, నామ సంకీర్తన శ్రీవారి ఎదుర్కోలు ప్రసాద వితరణ ఉంటాయని అన్నారు. మూడో రోజు శనివారం నాడు సుప్రభాత సేవ, బాల భోగం, పురుషసూక్త పారాయణం, మంగళ వాయిద్యం కాలనీ కళాకారులు, శ్రీవారి కళ్యాణం, మంగళ శాసనాలు తీర్థ ప్రసాద వితరణ, అన్నసంతర్పణ కార్యక్రమం, సాయంత్రం నాదస్వర కచేరి ఉంటాయని అలాగే నాలుగు, ఐదు రోజులలో విశేషమైన పూజలు ఉంటాయని అన్నారు కాగా చివరి రోజు సోమవారం నాడు 23వ తేదీన చివరి రోజు సుప్రభాత సేవ, బాల భోగం, నిత్య హెూమాలు, బలిహరణం, మహా పూర్ణాహుతి చక్రస్నానం శ్రీ జగద్గురు శంకరాచార్య విరుపాక్ష విద్యారణ్య స్వాముల వారికి ఘన స్వాగతం, తీర్థప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. కావున భక్తులు కాలనీ వాసులు, ఇతర కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్ కార్యకర్తలా వ్యవహరిస్తున్న బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి

### ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి ఓ ప్రైవేట్ వెంచర్ కోసం రోడ్డు కాలనీవాసుల ఆరోపణ



గాంధీనగర్ రోడ్డు గురించి మాట్లాడుతున్న బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి

బడంగ్పేట్ జూన్ 19 (నగర నిజం)రంగారెడ్డి జిల్లా: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ కట్ట రోడ్డుని వెడల్పు చేయాలని పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు అధికారులకు వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోలేదని స్థానిక కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత పాలకులు అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవ చేశారు. 29వ డివిజన్ గాంధీనగర్ రోడ్డు కేవలం 13 ఫీట్లు ఉండడంతో ఒక వెహికల్ వస్తే ఇంకొక వెహికల్ ప్రక్కన ఆపుకునే పరిస్థితి కనిపిస్తుంది తరచూ రోడ్డు వెడల్పు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి ఈ గాంధీ నగర్ రోడ్డు వేయడం వలన 7 కాలనీలు సత్యసాయి నగర్, లిబ్రా కాలనీ, సుమా పారడైజ్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, రోమా ఎన్క్లేవ్ 3, 4, తిరుమల హిల్స్, మెట్రో సిటీ కాలనీలకు రోడ్డు మార్గము సులభతరం అవుతుందని ఆయన అన్నారు. బాధ్యతగల కమిషనర్ కాంగ్రెస్ కార్యకర్తలా మారి వారి అభివృద్ధికి సహకరించడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 18వ డివిజన్లో ఎడిఫై స్కూల్ నుంచి మాజీ మేయర్ ప్రవేట్ వెంచర్ వరకు 50 లక్షల రూపాయలతో సీసీ డబల్ రోడ్డును వేయించుకోవడం ప్రభుత్వ ఖజానాను ప్రైవేటు వెంచర్ కి వాడడం ఎంతవరకు సబవని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలకు ఇంతకుముందు పాలకవర్గం ఉన్నప్పుడు అభివృద్ధి కుంటుపడిందని వాళ్ల శకం ముగిసింది అధికారులు మేల్కొని ఎటువంటి తారతమ్యం లేకుండా కాలనీలను అభివృద్ధి చేయాలని ఈ గాంధీ నగర్ రోడ్డు సమస్యను బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ అధికారులు పట్టించుకోకపోతే ప్రజావాణిలో పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని అవసరమైతే బడంగ్పేట్ మున్సిపల్ ఆఫీసును ముట్టడిస్తామని వారు తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



బడంగ్పేట్ జూన్ 19 (నగర నిజం) మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బడంగ్పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు లోక్సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకల్లో భాగంగా మహేశ్వరం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి గారి చేతుల మీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, జెల్ల రమేశ్ గౌడ్, పెద్దబావి బాబు, ఇక్కె శ్రీనివాస్, బద్దం రాము గౌడ్, గిరి ముదిరాజ్, సిరిగని సాయి, తదితరులు పాల్గొన్నారు.